# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
శుక్రవారం 28, ఫిబ్రవరి 2025 16 పేజీలు




పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్

5వ పేజీలో...

# బ్యాలెట్ బాక్సుల్లో.. అభ్యర్థుల.. భవితవ్యం








## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 93.55శాతం పోలింగ్ నమోదైంది.2019లో జరిగిన ఎన్నికల్లో 90.40శాతం నమోదు కాగా ఈ సారి అంతకు మించి ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు 25797 మంది ఓటర్లు ఉండగా 24133 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత ఎన్నికల్లో 20,888 మందికి గాను 18,844 మంది ఓటు వేశారు.ఈ సారి ఖమ్మం జిల్లాలో 4089 మందిక గాను 3804 మంది గాను మంది అంటే 93.3శాతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2022 మంది ఓటర్లు గాను 1859 మంది అంటే 91.9శాతం ఉపాధ్యాయ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 93.55శాతం నమోదు**

**ఖమ్మంలో స్వల్ప వివాదం**

9లో..

# నేనిప్పటికీ ఆ మంత్రి.. అనుచరుడినే?



**పూసుగుంట అటవీ పనులు నాకు ఆయనే అప్పగించారు**

**ఓ సీనియర్ నాయకుడి పరోక్ష బెదిరింపులు**

**అధికారుల మెడకు చుట్టుకుంటున్న కాంగ్రెస్ వర్గపోరు**

**ఆర్అండ్‌బితో అటవీశాఖ ములాఖత్ ?**

**ఆర్ఎఫ్ ఇసుక దోపిడీపై వేగమేది**

**ఎన్‌జిటిలో ఫిర్యాదుకు రంగం సిద్ధం**

**ఆ సరుకు ఎక్కడిదో తెలుసుకోవాలన్న ఎఫ్‌డిఓ**

**వందల టన్నులు తోలుతున్నప్పుడు గార్డులు ఎక్కడున్నారు**

**ముత్యాలమ్మతల్లి విషయంలో ఉన్న శ్రద్ధ ఇక్కడ ఏమయింది**

**కోడిపుంజుల వాగే ప్రధాన సాక్షి**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

పూసుగుంట అటవీప్రాంతంలో అక్రమంగా సేకరించిన వందలాది టన్నుల ఇసుక వ్యవహారం కొత్తమలుపు తిరిగింది. దశాబ్దాలకాలంగా ఈ మార్గంలో గిరిజనులకు రవాణా సదుపాయం లేక నానా అవస్థలు పడ్డారు. ప్రభాతవార్త ఈ కష్టాలపై అనేకమార్లు కథనాలను అందించింది. ఏదో ఒకటి చేసి రహదారి నిర్మించాలని పోరాటం చేయడంలో మేమే ముందున్నాం. ప్రస్తుత లేదా గత ప్రభుత్వాల్లోని మంత్రులు, ఎంఎల్ఎలు అనేకమంది సాగించిన కృషి ఫలితంగా ఈ కల ఇప్పటికి సాకారమైంది. ఐతే ఇప్పుడు ఇక్కడ సాగుతున్న అక్రమాలపై వరుస కథనాలను ఎందుకు ఇస్తున్నామంటే.,సంబంధిత ఇంజనీర్లు సాగిస్తున్న బరితెగింపు విధానాలమూలంగా అదే అమాయక గిరిజనుల ప్రయోజనాలు దెబ్బతింటాయి. రహదారి నిర్మాణంలో భాగమైన పలు కాంక్రీట్ వర్కులకు "గోదావరి ఇసుకను మాత్రమే"

9లో..



2వ పేజీలో...

# ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



5వ పేజీలో...

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

# పోలింగుకు విస్తృత పోలీసు బందోబస్తు

## నల్లగొండ కౌంటింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు తరలింపు

### జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు



క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

శాసనమండలిలో ఉపాధ్యాయులు అధ్యాపకుల గొంతుక వినిపించేందుకు గురువారం జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు వెల్లడించారు, ఈ మేరకు పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు, జిల్లా వ్యాప్తంగా 24 పోలింగ్ కేంద్రాల్లో 3805 మంది పట్టభద్రులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద విస్తృత బందోబస్తు ఏర్పాటు చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు తరత్తకుండా జాగ్రత్తలు తీసుకొన్నామని వివరించారు, ఖమ్మం నగరంలో పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు, ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు 4 వరకు జరిగిన పోలింగ్ 93. 05 శాతం నమోదయిందని పేర్కొన్నారు, జిల్లాలో మొత్తం 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నప్పటికీ వారిలో 3805 మంది పట్ట భద్రులు తమ ఓటు హక్కును వరుస క్రమంలో నిలబడి వినియోగించుకున్నారు, వారిలో 2218 మంది పురుషులు 15 87 మంది మహిళా పట్టభద్రులు ఓటు ఎత్తారు, పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్ లను నల్లగొండలో ఉన్న కౌంటింగ్ కేంద్రాలకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు, ఎన్నికల సందర్భంగా ఖమ్మం నగరం తో పాటు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన మండల పోలింగ్ కేంద్రాల్లో సైతం విస్తృత బందోబస్తు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు, ఈ సందర్భంగా కమిషనర్ పోలింగ్ కేంద్రాలను కలియతిరిగి క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇన్స్పెక్టర్కు పలు సూచనలు చేశారు జిల్లాలో 7గురు ఏసీపీ లు 16 మంది సీఐలు, 25 మంది ఎస్సైలు, మరో 470 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలి పారు, టౌన్ ఏసిపి ఎస్ వి రమణ మూర్తి , ఇన్స్పెక్టర్లు వడ్డే ఉదయ్ కుమార్, బొమ్మెర బాలకృష్ణ, దోమలరమేష్, రడం భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు



## ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం రూరల్ ప్రభాతవార్త

జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, స్వామి వారి చల్లని దీవెనలు భక్తులందరిపై ఉండాలని, జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. దర్శనానంతరం భక్తులతో ఆలయం వద్ద, జాతర సందర్భంగా చేసిన ఏర్పాట్లు ఎలా వున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహణ కమిటీ సభ్యులు, అర్చకులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి, ప్రసాదం అందజేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



## తునికాకు టెండర్లు వెంటనే పిలవాలి

### న్యూడెమోక్రసీ నాయకుల డిమాండ్

*గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు రెండవ పంటగా జీవనాధారమైన తునికాకు సేకరణకు సంబంధించి సంబంధిత యూనిట్లకు వెంటనే ప్రభుత్వం టెండర్లు పిలవాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఆరెల్లి కృష్ణ, ఎఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొక్కల భాస్కర్‌లు డిమాండ్ చేసారు. ఈమేరకు గురువారం గూడూరు మండల కేంద్రంలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహసిల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు. అనంతరం నిర్వహించిన సదస్సులో వారు మాట్లాడుతూ ఆకు నాణ్యత తదితర విషయాల్లో ముందు చూపుతో నిర్వహించే పనుల్లో నేడు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జాప్యం జరుగుతున్నదని ఆరోపించారు. ఇంతవరకు తునికాకు యూనిట్లకు టెండర్లు పిలవకపోవడం విచారకరమన్నారు. వెంటనే ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా 50 ఆకుల కట్టకు రూ.6 చెల్లించాలని, టెండర్లు పూర్తి చేసి ప్రూనింగ్ జరిపించాలని కోరారు. కళ్లాల్లో తునికాకు కట్టలను ఉల్టాపల్టా చేసేందుకు చెల్లించే కూళ్లు, కళ్లేదారులకు ఇచ్చే కమీషన్‌ను గతంలో కంటే 30 శాతం పెంచాలన్నారు. తునికాకు సేకరణలో కూలీలు వన్యమృగాల బారిన పడి మరణిస్తే వారి కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేసారు. పెండింగ్ బోనస్‌లను వెంటనే చెల్లించాలన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నాయని, ఏజెన్సీ ప్రాంతాల్లో ఖనిజ సంపదను దోచిపెట్టడానికి ఆదివాసీ చట్టాలను చుట్టాలుగా ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. జిల్లా కార్యదర్శి సనప సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి ప్రతాప్‌రెడ్డి, సహాయ కార్యదర్శి కోడి సోమయ్య, జిల్లా, మండల నాయకులు ఎస్‌కె మదార్, రణధీర్, జీవన్, భాస్కర్‌రెడ్డి, బానోతు ఉక్లా, పోలూరి శ్రీనివాస్, అలకుంట్ల సాయిలు, కందగట్ల సురేందర్, శంకర్, రాంబాబు, మధు, సమ్మయ్య, శ్రీను, మల్లయ్య, వీరమల్లు, ఉమ, అరుణ, సుమలత, సోమేష్, బలరాం, కోటమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్ గంగారంలో నూరు శాతం

*గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఏజెన్సీలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఒకరోజు ముందే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది పోలింగ్ అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోగా గురువారం ఉదయం నిర్ధేశిత సమయం 8 గంటలకే పోలింగ్ మొదలైంది. పోలింగ్ తొలుత కొంత మందకొడిగా ప్రారంభమైనా ఆ తర్వాత వేగం పుంజుకుంది. పోలింగ్ ముగిసే సమయానికి పోలింగ్ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గూడూరు మండలంలో మొత్తం 91 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 82 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గంగారం మండలంలో 39 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గాను 39 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా కొత్తగూడ మండలంలో 113 మందికి గాను 107 మంది తమ ఓట్లు వేసారు. గంగారం మండలంలో నూరుశాతం పోలింగ్ నమోదు కాగా గూడూరులో 91 శాతం, కొతగూడలో 94 శాతం పోలింగ్ జరిగింది. ఇక కేసముద్రం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 87 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గాను 76 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా 87శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను పోలీసు బందోబస్తు మధ్య నల్లగొండకు తరలించారు.

## నేటి నుంచి టియుడబ్ల్యూజే ఐజేయు సభ్యత్వ నమోదు

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

నేటి నుంచి టియుడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని జర్నలిస్టులందరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని ఆ సంఘ నగర అధ్యక్షులు మైస పాపారావు , ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు కోరారు. సంఘ సభ్యులతో పాటు నాయకులు నేడు జరిగే కార్యక్రమానికి సకాలంలో హాజరు కావాలని సూచించారు ఖమ్మం జడ్పీ హాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని నాయకులు తెలిపారు. ఖమ్మం నగరంలోని టీయూడబ్ల్యూజేఐజేయు సభ్యులు సంఘ అభిమానులు హాజరై సభ్యత్వం తీసుకోవాలని వారు సూచించారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, యూనియన్ సభ్యులు, బాధ్యులు, మీడియా విభాగాల జిల్లా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, ఫోటో, వీడియో జర్నలిస్టులు, ఇతర మీడియా విభాగాల జర్నలిస్టు సోదర సోదరీమణులందరికీ ఇదే మా ఆహ్వానంగా భావించాలని వారు పేర్కొన్నారు. నేడు శుక్రవారం ఉదయం 11 గంటలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామ్ నారాయణ, హాజరుకానున్నారు. వారితో పాటు అతిథులుగా యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్ , రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు , యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఏనుగు వెంకటేశ్వరరావు , జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి కనకం సైదులు పాల్గొంటారు పాల్గొంటారని తెలిపారు.

## మార్చ్ 8న జాతీయ లోక్అదాలత్

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం మార్చి 8 న జిల్లాలోని అన్ని కోర్టుల్లో లోకఆదాలత్ నిర్వహించనున్నట్లు న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ తెలిపారు. ఈ లోకఆదాలత్ లో రాజీ పడదగిన అన్ని సివిల్, క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు ప్రమాద కేసులు, వివాహ సంబంధ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు పరిష్కరించుకోవచ్చని, ఇందుకోసం మొత్తం 15 బెంచీలను ఏర్పాటు చేస్తున్నట్లు, ఇప్పటివరకు పోలీస్ ,ఇన్సూరెన్స్ కంపెనీ లతో చర్చించి లోకఅదాలత్ పట్ల వారికి అవగాహన కల్పించి రాజీపడతగిన అనేక కేసులు గుర్తించడం జరిగిందని, రాజీమార్గమే రాజమార్గంగా కేసుల సత్వర పరిష్కారం కోసం, కక్షిదారుల డబ్బు, విలువైన సమయాన్ని ఆదా చేసుకోవడానికి లోకఅదాలత్ ను వినియోగించుకోవాలని కోరారు. కక్షిదారులు కేసుల రాజీ పట్ల ఎలాంటి సందేహాలు ఉన్న జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, ఖమ్మంను సంప్రదించవలసిందిగా ఆయన కోరారు .లోక్ అదాలత్ విజయవంతానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# డాక్టర్ భట్టు నాగేశ్వరరావు సేవలను ప్రశంసించిన ఎంపీలు

**కామేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**

మారుమూల గ్రామాలు, తండాలు, గూడెలలో బీఎస్ఎన్ఎల్ టవర్స్‌ను ఏర్పాటు చేసి బిఎస్ఎన్ఎల్ ఇంటర్‌నెట్ సేవలను ప్రజలకు అందించాలని మేడ్చల్,మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు.గురువారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో నిర్వహించిన సమావేశంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమానికి చైర్మన్‌లుగా వ్యవహరించారు .టెలికం అడ్వైజరీ కమిటీ సమావేశంలో హైదరాబాద్ అడ్వైజరీ కమిటీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మెంబర్,భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి,కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ భట్టు నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు.బిఎస్ఎన్ఎల్ సంస్థకు పూర్వ వైభవం వచ్చే విధంగా ఎదగడానికి కావల్సిన ప్రణాళికలో భాగంగా తమ సూచనలను కమిటీ ముందు తెలిపారు.బిఎస్ఎన్ఎల్ టవర్స్‌ను





ప్రభుత్వ భవనాలపై ఇన్స్‌టాలేషన్ చేసినట్లయితే సిగ్నల్స్ ఇష్యూ లేకుండా ప్రజలకు బిఎస్ఎన్ఎల్ మంచి నెట్ వర్క్ అందించిన సంస్థగా ఉంటుందని గ్రామాలలో మారుమూలతండాలలో గూడెలలో నివసించే ప్రజలు కూడా బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్‌ని ఆదరిస్తారని తద్వారా బిఎస్ఎన్ఎల్ సంస్థ లాభాల బాట పడుతుందని అన్నారు.అందు కొరకు ఈ విషయాన్ని కేంద్ర మంత్రి జ్యోతి రాధిత్య సింధ్య దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని తెలిపారు.ఒకే సంవత్సరంలో 60టవర్లును తీసేయడం సంస్థకు చాలా పెద్ద నష్టమని ఇలాంటి సంస్థను అభివృద్ధి పథం వైపు నడవాలని విజ్ఞప్తి చేశామన్నారు.కాగా నాగేశ్వరరావు సేవలను బీఎస్ఎన్ఎల్ అధికారులు కొనియాడారు.ఎంపీ ఈటెల రాజేందర్, ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్ స్పందిస్తూ వెంటనే ప్రభుత్వ భవనాల వివరాలు సేకరించి ఎక్కడైతే ఇంటర్‌నెట్ సమస్య ఎక్కువ ఉన్న ప్రాంతాన్ని గుర్తించి టవర్లు ఇన్స్‌టలేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అతిథులుగా బిఎస్ఎన్ఎల్ బిజినెస్ పీజీఎం చంద్రశేఖర్, ఇన్‌చార్జ్ పీజీఎం విజయ్‌కుమార్, పీజీఎం రాజారాంమోహన్, పీజీఎం చంద్రమౌళి, బిఎస్ఎన్ఎల్ సంస్థ అధికారులు, టిఏసి మెంబర్లు పాల్గొని వివిధ అంశాల మీద చర్చించారు.

# ఉపాధి పనులలో కూలీలు భాగస్వాములు కావాలి...

**కామేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో కూలీలు భాగస్వాములు కావాలని ఏపీడీ వెంకటపతిరాజు గురువారం పిలుపునిచ్చారు.కామేపల్లి మండల పరిధిలోని గోవింద్రాల, నెమలిపురి, కొత్తలింగాల, పొన్నెకల్ గ్రామాలలో పర్యటించి ఉపాధి హామీ పథకంను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ అవగాహన కల్పించారు.నర్సరీలు,పశువుల కొట్టాలను ను పరిశీలించారు.రైతులు పశువుల కొట్టాలను నిర్మించుకోవాలని కోరారు.ఉపాధి పథకం పేదల పాలిట వరమన్నారు.వేసవిలో జాబు కార్డు కలిగిన ప్రతి కూలీకి చేతినిండా పని





కల్పించి ఉపాధి అవకాశాలు పెంపొందించడం జరుగుతుందన్నారు.ప్రతి కూలీ 100రోజులు పని దినాలను పూర్తి చేసుకుని ప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను వినియోగించుకోవాలన్నారు.కూలీలకు పథకం అమలు,ఉపాధి అవకాశాలు, చేసిన పనికి చెల్లించే వేతనాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సిబ్బందిని ఏపీడీ కోరారు.ఈ కార్యక్రమంలో ఈసీ దామాల వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్



సుప్రియ, పంచాయితీ కార్యదర్శులు ,ఈజీఎస్ సిబ్బంది, కూలీలు, ముఠామేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కాలువను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాం పూర్ గ్రామానికి సాగునీరు సరఫరా చేసే కెనాల్‌ను కాంగ్రెస్ నాయకులు గురువారం సందర్శించి పరిశీలించారు. కొంత మంది భూ యాజమానులు అభ్యంతరాలు తెలపగా, మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సమస్యను పరిశీలించాలని మంత్రి అధికారులను ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు అక్కడ సందర్శించి, సమస్యను ముందుగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, సీనియర్ నాయకులు తూటి రఫీ, ముత్తారం గ్రామ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, మండల యూత్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ తదితరులున్నారు.

## ఎదురెదురుగా ఢీకొన్న కార్లు - ముగ్గురికి గాయాలు

**జూలూరుపాడు, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:**





మండల పరిధిలోని వినోబా నగర్ గ్రామం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు ఏన్కూరు వైపు నుండి వస్తున్న వైరా మండలం స్నానాల లక్ష్మీపురం శివాలయం ఈవో హరిచంద్ర శేఖర్ కారు కొత్తగూడెం వైపు నుండి ఖమ్మం వైపు వెళ్తున్న కొత్తగూడెం సింగరేణి కి చెందిన ఉద్యోగులు ప్రయాణిస్తున్న కారు వినోబా నగర్ సమీప రాగానే ఎదురెదురుగా ఢీకొన్నాయి ఈ ప్రమాదంలో సింగరేణి చెందిన ముగ్గురికి గాయాలయ్యాయి వారిలో ప్రశాంత్ అనే వ్యక్తికి ఎడమ చేయి విరిగింది గాయాలైన వారిని చికిత్స కోసం 108 వాహనంలో కొత్తగూడెం లోని సింగరేణి ఆసుపత్రికి తరలించారు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు

## నేరాలు-దారుణాలు

### అనుమానాస్పద స్థితిలో బీహార్ హమాలీ మృతి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**



పైనంపల్లి గ్రామ సమీపం లోని ఒక రైస్ మిల్లులో పని చేస్తున్న బీహార్‌కు చెందిన హమాలీ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. అదే గ్రామంకు సమీపంలోని ఓ రైస్‌మిల్లులో బీహార్‌కు చెందిన మహమ్మద్ ఇంతియాజ్ (51) గత కొంతకాలంగా హమాలీగా పని చేస్తున్నట్లు గ్రామస్తులు చెప్పారు. గురువారం తెల్లవారు జామున మహమ్మద్ ఇంతియాజ్ మృతి చెంది పడి ఉండటంతో గ్రామస్తులు గుర్తించి పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. మిల్లులోని వడ్లను స్టోర్ చేసే డ్రయర్ పై నుంచి కింద పడి చనిపోయినట్లు తెల్సింది. కాగా అంత ఎత్తైన డ్రయర్‌ను ఎందుకు ఎక్కాల్సి వచ్చిందో తెలియాల్సి ఉంది. మిల్లు ఆడుతున్న సమయంలో కాకుండా రాత్రి సమయంలో మిల్లుకు ఎందుకు వచ్చాడు..అనే విషయం కూడా తెలియాల్సి ఉంది. హమాలీ ఇంతియాజ్ మృతి పై మిల్లు యాజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేలకొండపల్లి పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకుని కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

### బూత్‌ను సందర్శించిన తాండ్ర వినోదరావు

**వైరా,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వైరా మండలం 122వ బూత్‌ని బిజెపి నాయకులు తాండ్ర వినోదరావు, శ్రీదేవి, వాసుదేవరావు పరిశీలించారు. ఆయన వెంట సన్నె ఉదయ్‌ప్రతాప్, భూక్యా శ్యామ్‌రాథోడ్, నెల్లూరి కోటేశ్వరరావు, చావా కిరణ్, వేల్పుల సుధాకర్, వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ, దుందుకూరి కార్తీ, ఏపూరి శ్రీనివాస్, కోసూరు గోపాలకృష్ణ, దోసపాటి కళ్యాణ్, ఒర్సు శ్రీను, పల్లెపోగు వెంకటేష్‌యాదవ్, దోసపాటి కళ్యాణ్, చింతనిప్పు రామారావు, చెరుకూరు కృష్ణారావు, రంగు రమేష్, వల్లెపు అనిల్, కూరగాయల దిలీప్, వాంకుడోతు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### పాత్రికేయుడు దిలీప్ కుమార్ కు మాతృవియోగం



**జూలూరుపాడు, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:**

మండలానికి చెందిన పాత్రికేయుడు నల్లగట్ల దిలీప్ కుమార్ మాతృమూర్తి అయిన నల్లగట్ల సత్య దేవి( 71) హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు జూలూరుపాడుకు చేరుకున్న ఆమె భౌతికాయాన్ని గురువారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాత్రికేయ మిత్రులు యూనియన్ నాయకులు భౌతికయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కుటుంబ సభ్యు లు సోదరుడు కాల్లూరి వెంకటేశ్వరరావు అల్లుడు ఆదిలాబాద్ జిల్లా జడ్జి కాళ్లూరి ప్రభాకర్ రావు, కుమారుడు దిలీప్ కుమార్ ను పరామర్శించి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు నివాళులర్పించిన వారిలో టియు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు ఈ మంది ఉదయ్ కుమార్, సుధాకర్, టిఆర్ఎస్ నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు కొమ్మినేని పాండురంగారావు, కొమ్మినేని కృష్ణయ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ దుద్దుకూరు మధుసూదన్ రావు, సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్ గార్లపాటి లాలయ్య సహచర పాత్రికేయ మిత్రులు స్నేహితులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

### వైభవంగా శివ పార్వతుల కళ్యాణం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని నీలోజిపల్లి గ్రామంలో శివరాత్రి వైభవోపేతంగా జరిగింది. శ్రీ నీలకంఠేశ్వర స్వామి సహేత ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ శివ పార్వతుల కళ్యాణం, లింగోద్భవ మహా రుద్రాభిషేకం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నుల పండుగగా వీక్షించారు.

# దుమ్ముగూడెంలో ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మూడు ఉమ్మడి జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగ దుమ్ముగూడెం గ్రామంలో గురువారం జరగిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. దుమ్ముగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద పోలింగ్ స్టేషన్ నెంబర్ 87లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు పోలింగ్ జరిగింది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అధికారులు పోలింగ్ నిర్వహించారు. 61 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా ఎన్నికలలో 59 మంది తన ఓటు ఏ ా క ి ు ్ ు న ి ు వినియోగించుకున్నారు. అందులో పురుషులు 35, స్త్రీలు 24 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 97 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. ఇద్దరు ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొనలేదని వెల్లడించారు. గట్టి పోలీసు బందోబస్తు నడుమ పోలింగ్‌ను నిర్వహించారు. దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ ఎన్నికల పోలింగ్‌ను పర్యవేక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘునటలు చోటుచేసుకోకుండా సీఐ బొడ్డు అశోక్ పట్టిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.




# సాకేతపురి లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

సారపాక,ఫిబ్రవరి 28 ,ప్రభాతవార్త:

సాకేతపురి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి సన్నిధిలో సాయంకాలం 6:00 నుండి రాత్రి 12 గంటల వరకు ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి నామము జపించారు .భక్తి పాటలు అనంతరం ..శివయ్యకు అభిషేకాలు..వివిధ పవిత్ర గంగా, యమునా, సరయు, గోదావరి నది జలాలతో ,మహా కుంభమేళ ప్రయోగరాజ్ నుండి తెచ్చిన పవిత్ర జలాలతో అభిషేకం నిర్వహించారు. ,వివిధ పుష్పాలతో, వివిధ పల్ల రసాలతో, పంచామృతాలతో, అన్నపూర్ణ రామలింగేశ్వర స్వామివారికి భక్తులు అభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వి. సుబ్రహ్మణ్యం, గోపి కిషోర్ , గడదేశి రాంబాబు , లతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# భద్రాచలంలో పోలింగ్ ప్రశాంతం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా భద్రాచలం పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ నెంబర్ 81లో గురువారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా సాగింది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అధికారులు పోలింగ్ నిర్వహించారు. భద్రాచలంలో 253 మంది ఓటర్లు ఉండగా 244 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. వీరిలో పురుషులు 140 మంది ఉండగా, మహిళలు 104 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 96.44 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పట్టణ సీఐ బరపాటి ఆధ్వర్యంలో పట్టణ ఎస్సై రామకృష్ణ సమక్షంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. తహసిల్దార్ శ్రీనివాసరావు పోలింగ్ సరళిని సమీక్షించగా భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్‌లు ఆకస్మికంగా వచ్చి అధికారుల పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.



# నేడు డయల్‌యువర్ ఆర్టీసీ డీఎం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



శుక్రవారం డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించన్నుట్లు పేర్కొన్నారు. ఆర్టీసీ సమస్యలపై మాట్లాడదలచిన వారు 9959225960ను సంప్రదించాలని కోరారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 28, ప్రభాత వార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. తాసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జములారెడ్డి పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల సరళని పరిశీలించారు. మండలంలో 57 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 31 మంది , స్త్రీలు 26 మంది ఓటర్లు కాగా మొత్తం 54 మంది వారిలో పురుషులు 29 మంది, స్త్రీలు 25 మంది, ఓటు హక్కును వినియోగించుకున్నారు. సుమారు 94.73 నమోదయినట్లు అధికారులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై రాజేష్ ఎస్సై నాగబిక్షం తమ సిబ్బందితో కలిసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు . ఓటింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూముకు తరలించినట్టు అధికారులు తెలిపారు.



# భక్తితో హనుమాన్ చాలీసా పారాయణం

బూర్గం పహాడ్ ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని శ్రీరామ భక్త హనుమాన్ స్వామి వారి ఆలయంలో గురువారం హనుమాన్ చాలీసా పారాయణం భక్తితో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సత్యావ్రత శర్మ ఆధ్వర్యంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం గావించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి దుద్దుకూరు రమేష్ , భవనం చంద్రశేఖర్ రెడ్డి , శివాలయం అధ్యక్షుడు,దుద్దుకూరు మురళి ,పాసికంటి మురళి , టిఎన్టియుసి అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శి రామకోటి రెడ్డి లతోపాటు స్థానికులు మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కామ్రేడ్ రవన్న 9వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

కామ్రేడ్ రవన్న రాయల సుభాష్ చంద్ర బోస్ 9వ వర్ధంతి రాష్ట్ర సభ మార్చి 9న ఖమ్మంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో పార్టీ మరియు రవన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతుందని, ఇందులో పలువురు మేధావులు, పార్టీ నాయకులు పాల్గొని పలు అంశాలపై ప్రసంగించనున్నారని, కావున జిల్లా, డివిజన్ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కె. రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. సభ ప్రచార నిమిత్తం ప్రసరించిన పోస్టర్‌ను భద్రాచలంలోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కె .కల్పన, డివిజన్ నాయకులు దాసరి సాయి, మునిగేలా శివ ప్రశాంత్, భాస్కర్ అన్న ,భీమరాజు దేవా, ఉదయ, చుక్కయ ,ముఖేష్ సుజాత ,సరళ ,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# నిషేధిత గంజాయి పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని గోదావరి బ్రిడ్జి సమీపంలో అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పోలీసులు గంజాయి పట్టుకున్న సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే చెక్‌పోస్టు వద్ద పట్టణ ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఒక స్కూటీపై వస్తూ పోలీసులను గమనించి ఒక వ్యక్తి స్కూటీపై నుంచి దిగగా అనుమానం వచ్చిన పోలీసులు వెంబడించారు. ఇంతలో స్కూటీపై ఉన్న ఇద్దరు వ్యక్తులు పారిపోగా స్కూటీ దిగిన వ్యక్తిని పట్టుకుని అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా నిషేధిత గంజాయి లభ్యమైంది. వెంటనే అదుపులోకి తీసుకుని గంజాయిని పంచనామా నిర్వహించారు. గంజాయి 4 కేజీలు పట్టుపడగా, దీని విలువ రూ.2లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ మేరకు పట్టణ సీఐ బరపాటి రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మా చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి

**- మాపై ఆధారపడిన వేల మంది చిన్న ఉద్యోగుల ఉపాధి కూడా మాకు ముఖ్యమే**

**- సీఎండీ ఎన్.బలరామ్‌కు విద్యుత్తేతర బొగ్గు వినియోగదారుల విజ్ఞప్తి**

కొత్తగూడెం, ఫిబ్రవరి 27 – ప్రభాతవార్త:

బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు. తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్చార్జీలతో కలిసి సింగరేణి భవన్‌లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ తెలుసుకున్నారు.

దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ... సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ



ధరకు లభిస్తున్న కోలిండియా విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సీఎండీ ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ , జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, డీజీఎంలు సురేందర్ రాజు, శ్రీవాస్తవ, అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, ఫిబ్రవరి 27 – ప్రభాతవార్త:

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో బూత్ నెంబర్ 22లో జరుగుతున్న పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి.పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలని ఎటువంటి పొరపాట్లుకుతావు లేకుండా సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన



అనంతరం నిర్దేశించిన రూట్ మ్యాప్ ద్వారా నల్గొండ రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్స్ లను తీసుకువెళ్లాలని సూచించారు.

# నేటి నుంచి నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 27 – ప్రభాతవార్త:



డీఎస్సీ 2024 ద్వారా నియమితులైన 258 మంది ఎస్ జి టీ ఉపాధ్యాయులకు గురువారం నుంచి మార్చి 3 వ తేదీ వరకు మూడు రోజులపాటు వృత్యంతర శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి తెలిపారు. కొత్తగూడెం లోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో జరిగే ఈ శిక్షణ కార్యక్రమం ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందని తెలిపారు. నూతన విద్యా విధానంలో పిల్లలకు తరగతి గదిలో బోధనా అభ్యసన కృత్యాలు ఎలా సాగించాలి, వర్క్ బుక్ మరియు టెక్స్ట్ బుక్ లను కలిపి ఉపయోగించే విధానం, బహుళ తరగతి బోధన, పరీక్షా విధానాలు, మొదలగు అనేక అంశాలపై మూడు రోజులపాటు నూతన ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లా నుండి 12 మంది జిల్లా రిసోర్స్ పర్సన్ లు ఫిబ్రవరి 21, 22 తేదీలలో హైదరాబాదులో జరిగిన శిక్షణ కార్యక్రమానికి హాజరై వచ్చారు. ఈ 12 మంది డిఆర్పి ల ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ అందించనున్నామని అన్నారు. శిక్షణకు సంబంధించి అన్ని ఏర్పాట్లును పూర్తి చేశామని, శిక్షణకు హాజరయ్యే ఉపాధ్యాయులు తమ వెంట ఒకటి నుండి ఐదు తరగతుల పాఠ్యపుస్తకాలను, వర్క్ బుక్ లను, హ్యాండ్ బుక్స్ ను తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని సూచించారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొనకుండా ఉండటానికి ఎవరికీ ఎటువంటి మినహాయింపు లేదని, ఎటువంటి సెలవులు అనుమతించబడవని అన్నారు. శిక్షణకు సమన్వయకర్తగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్ వ్యవహరించనున్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

కొత్తగూడెం, ఫిబ్రవరి 27 – ప్రభాతవార్త:

వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన పోలింగ్ ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల పోలింగ్ చేపట్టామని, జిల్లాలో మొత్తం 2022 మంది ఓటర్లకు గాను 1859 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇందులో పురుషులు ఓటర్లు 973 మరియు మహిళా ఓటర్లు 886 ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం పోలింగ్ శాతం 91.94 గా నమోదయిందని ఆయన తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత మద్య బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ రిసెప్షన్ సెంటర్ కి తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ విజయవంతనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

చంద్రుగొండ ప్రభాతవార్త

ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. బుధవారం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చంద్రుగొండ 83వ పోలింగ్ కేంద్రంలో 15 ఓట్లకు గాను 15 ఓట్లు నమోదయ్యాయి. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు లో భాగంగా పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. ఎన్నికల ప్రక్రియను తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఎన్ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై శివరామకృష్ణ, పర్యవేక్షించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 27 – ప్రభాతవార్త:



జిల్లాలోని 23 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకొనున్న 2022 మంది ఉపాధ్యాయులుటీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో భాగంగా గురువారం పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. సింగరేణి కాలరీస్ బాలికల ఉన్నత పాఠశాల, పాల్వంచ బొల్లోరుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ విధులలో ఉన్న అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేయడం జరిగింది .జిల్లా వ్యాప్తంగా ఉన్న 23 పోలింగ్ కేంద్రాలలో 2022 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

# కాకతీయ పురస్కారం అందుకున్న విశ్వామిత్ర చౌహాన్

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 27 – ప్రభాతవార్త:



ఇండస్ ఫౌండేషన్ వారు మహాశివరాత్రి సందర్భంగా హన్మకొండ హయగ్రీవచారి గ్రౌండ్ లో నిర్వహించిన ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ ప్రతిరోజు మొక్కలు నాటుతున్నందుకు గాను ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ కు కాకతీయ పురస్కారంతో సత్కరించారు ఇటీవల విశ్వామిత్ర చౌహాన్ ఇంగ్లాండ్ వేదికగా ఉన్న అత్యంత ప్రతిష్టాత్మకమైన వండర్ బుక్ ఆఫ్ రికార్డులో కూడ చోటు దక్కించుకోవడం గమనార్హం ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేస్తున్న చిన్నారికి కాకతీయ పురస్కారం నా చేతుల మీదుగా ఇవ్వడం నిజంగా గర్వంగా ఉందని అన్నారు పర్యావరణం రక్షింపబడితేనే సమస్త జీవులు రక్షింపబడతాయని చిన్నారిని ఆదర్శంగా చేసుకుని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో మాజీ మంత్రులు దయాకర్ రావు సత్యవతి రాథోడ్ మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల సామాగ్రి అందజేత

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 27 – ప్రభాతవార్త:



ఈసారి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ప్రభుత్వం సాధారణ జవాబు పత్రాల స్థానంలో బుక్లెట్లను ప్రవేశపెట్టింది. ఈ బుక్లెట్లు 24 పేజీలతో, 12 పేజీలతో ఉంటాయి. ఈ బుక్లెట్లను కొత్తగూడెం మండల పరిధిలోగల పదవ తరగతి పబ్లిక్ పరీక్షల సెంటర్‌ల ముఖ్య నిర్వాహకులు, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ లకు ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్ అందజేస్తూ వాటి గూర్చి వివరించారు.

# పాల్వంచ మున్సిపాలిటీ అభివృద్ధికి డ్రోన్ సర్వే తో మాస్టర్ ప్లాన్

**- జిల్లాలో తొలిసారిగా పాల్వంచలో మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే**

**- ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 27 – ప్రభాతవార్త:

జిల్లాలో పాల్వంచ మున్సిపల్ పరిధిలో డ్రోన్‌తో సర్వే చేసి మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేస్తున్నట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. గురువారం ఐడి ఓ సి కార్యాలయ ఆవరణలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, మున్సిపల్ అధికారులు, సర్వే ఆఫ్ ఇండియా అధికారులు, డీటీసీపీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్‌కు పూజ చేసి సర్వేను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా అభివృద్ధిలో భాగంగా మున్సిపాలిటీకి సమస్యలు లేని మాస్టర్ ప్లాన్ తయారవుతున్నదని, భవిష్యత్ తరాలకు అన్ని డిజిటలైజ్ చేయడమే లక్ష్యమన్నారు. లేటెస్ట్ టెక్నాలజీ, డ్రోన్ కెమెరాల సాయంతో పాల్వంచ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే పకడ్బందీగా నమోదు చేయడం జరుగుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 స్కీమ్ కింద రాష్ట్రంలో 50వేల నుంచి లక్ష జనాభా కలిగిన 20 మున్సిపాలిటీలను మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే చేయడం కోసం పాల్వంచ మున్సిపాలిటీ సెలెక్ట్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా పాల్వంచ మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ సర్వే సాయంతో పాల్వంచ పట్టణం అభివృద్ధి చెందుతుందని, చాల ఏండ్ల కింద రూపొందించిన ప్రణాళికలను ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా మార్చేందుకు ఈ డిజిటల్ సర్వే ఉపయోగపడుతుందన్నారు. ఈ సర్వేలో ఉపగ్రహాలు మరియు డ్రోన్ల సాయంతో మున్సిపాలిటీల పరిధిలోని ప్రాంతాల వారీగా ఉపరితలం ఎత్తు,



పరిస్థితులు, రోడ్లు, ఇండ్లు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్లు, సెల్ టవర్స్, టాయిలెట్స్, రిజర్వాయర్లు, మార్కెట్లు, వైకుంఠధామాలు ఇలా ప్రతిదీ చిత్రాలతో విభాగాల వారీగా సేకరించి బేస్ మ్యాప్‌లను తయారు చేస్తారన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ ఆధారం చేసుకుని రాబోయే భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు అధికార యంత్రాంగం కొత్త మాస్టర్ ప్లాన్‌ను రూపొందించే పనిలో నిమగ్నమైందన్నారు. పట్టణాల అభివృద్ధి, పరిష్కారంలో ఈ బేస్ మ్యాప్‌లే కీలకం కానున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి టీ సిపిఓ నెల్లూరి సత్యనారాయణ, పాల్వంచ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, మరియు మున్సిపల్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి ప్రభాతవార్త :

అన్నపురెడ్డిపల్లి మండలంలోని గుంపెన గ్రామ శివారులోనే సీతారాం ప్రాజెక్టు బ్రిడ్జి వద్ద వాహనాలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించినారు గురువారం సీతారామ కాలువపై నిర్మించిన బ్రిడ్జిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించినారు ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ తాత్కాలికంగా నిర్మించిన అప్రోచ్ రోడ్డు ను తొలగించి కాలువలోనే నీరు పారేలా చూడాలన్నారు రైతుల పరిహారం విషయమై అధికారులను అడిగి తెలుసుకున్నారు అనంతరం మద్దుకూరు గ్రామంలోనే తయారు చేస్తున్న సిమెంట్ బ్రిక్స్ ఫ్యాక్టరీని సందర్శించి కూలీలతో మాట్లాడి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు కలెక్టర్ వెంట ఇరిగేషన్ శాఖ అధికారులు ఎస్సి ఈ శ్రీనివాస్ రెడ్డి ఈ ఈ అర్జున్ డి ఈ భాస్కర్ ఆర్ఐ మధు సెక్రటరీ శాంతిలు పాల్గొన్నారు



# గొత్తికోయ ఆవాసాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 27 – ప్రభాతవార్త:

లక్ష్మీదేవిపల్లి మండలం పునుకుడుచెలక గ్రామపంచాయతీ పరిధిలోని చింతలమేడి, మద్ది గుంపు గుత్తికోయ ఆవాసాలలో గుత్తికోయిల జీవనస్థితిగతులను, వారికి అందుతున్న మౌళిక వసతుల గురించి తెలుసుకునుటకు గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కలెక్టర్ మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ తో కలసి గుత్తి కోయ ఆవాసాలకు ద్విచక్ర వాహనం మీద చేరుకున్నారు. అనంతరం ఆయన ఆవాసాలలో త్రాగునీరు కొరకు ఏర్పాటు చేసుకున్న చెలమలను పరిశీలించారు. అక్కడ ఉన్న గుత్తి కోయిలతో ముచ్చటించి వారి యొక్క జీవన విధానం, స్థితిగతులను, ఉపాధి గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో అటవీ సంపదను కాపాడాలని, పోడు కొట్టడం చట్ట వ్యతిరేకమని, ఎవరు చెట్లను నరకరాదని సూచించారు. గుత్తి కోయిల అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తున్నామని, విద్య, వైద్య మరియు రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. విలువైన జీవితాన్ని అందించడానికి గాను, త్రాగునీరు, మౌళిక వసతులు కల్పించడానికి సరైన రహదారి మార్గం కూడా



లేనందున చింతలమెది లో నివసించే 6 కుటుంబాల వారు రోడ్డుకు చేరువుగా రావాలని దాని ద్వారా అన్ని మోలిక వసతులు, సౌకర్యాలు అందిస్తామని కలెక్టర్ సూచించారు. గ్రామస్తులు త్వరలో తమ నిర్ణయం తెలియజేస్తామని కలెక్టర్‌కు తెలిపారు. గ్రామంలో త్రాగునీరు కోసం సంపు నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఈఈని ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఎంపీడీవో చలపతిరావు, మిషన్ భగీరథ డిఈ శివయ్య, ఏఈ వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శులు, అటవీ శాఖ అధికారులు మరియు స్థానికులు పాల్గొన్నారు

# మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి..

**- మహిళల వేధింపులపై అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**- పని ప్రదేశాల్లో మహిళల పట్ల లైంగిక వేధింపులు నేరం: జడ్జి భానుమతి**

కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 27 – ప్రభాతవార్త:

మహిళలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సును సర్వీసెస్ సెక్రటరీ గొల్లపూడి భానుమతి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పని ప్రదేశాలలోమహిళా ఉద్యోగులపై తోటి సాహుద్యోగులు లైంగిక వేధింపులకు గురి చేస్తే మహిళా చట్టాలను ఉపయోగించి ఫిర్యాదు చెయ్యాలని సూచించారు. ఎవరైనా మహిళలు వేధింపులకు గురైతే నేరుగా ఫిర్యాదు చేస్తే విచారణ చేపట్టి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వేధింపులకు గురైన మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పైన మహిళలకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా కలెక్టర్ మహిళలకు ఆర్థిక అక్షరాస్యత కష్టపడి



సంపా దించిన వాటికి విలువను, గుర్తింపును తీసుకవస్తుందన్నా రు. భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బ్యాంకు పరిధిలోని ప్రజలందరూ జీవనజ్యోతి, ప్రధానమంత్రి యోజన ఇతర పథకాలన్నీ వినియోగించుకోవాలని, వాటి గురించి అవగాహన చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అనంతరం జిల్లా న్యాయ సేవా అధికారి సమస్త కార్యదర్శి భానుమతి మాట్లాడుతూ... పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు నేరమని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి జి. భానుమతి తెలిపారు. సేవాధికార సంస్థ ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతూ లైగింక వేధింపుల నివారణకు విశాఖ మార్గదర్శకాలను భారతసుప్రీం కోర్టు జారీచేసిందని ఆమె గుర్తు చేశారు. స్త్రీల రక్షణ కోసం చట్టం అనే బలమైన సాధనం ఉందని, ఎంతటి బలవంతుడైన చట్టం ముందు సమానమే అన్నారు. మహిళా సాధికారతకు వ్యక్తులు, వ్యవస్థలు సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, మహిళా శిశు మరియు వయోవృద్ధుల శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఎస్బిఐ బ్యాంక్ రీజనల్ మేనేజర్ రాజబాబు, జిల్లా భారత్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

**- ప్రారంభించిన డాక్టర్ యుగంధర్‌రెడ్డి**

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 27 – ప్రభాతవార్త:



కొత్తగూడెం ప్రగతి మైదాన్ గ్రౌండ్ నందు ఈ రోజు జిల్లా స్థాయి క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు ప్రారంభం అయ్యాయి, ఈ పోటీల్లో వివిధ ప్రదేశాలనుండి 48 జట్లు పాల్గొంటున్నాయి ఈ రోజు నుండి 12 రోజుల వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది అని నిర్వాహకులు హరీశ్ తెలిపారు. ఈ ప్రారంభ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ... క్రీడలు మన దైనందిన జీవితంలో భాగం కావాలని కోరారు, ముఖ్యంగా మన జిల్లా క్రీడలకు స్వర్గధామంగా ఉన్నదని, జిల్లా కలెక్టర్ ,ఎం ల్ ఏ, మంత్రులు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారు అని తెలిపారు. ఈ మధ్య అంతర్జాతీయ స్థాయిలో మహిళా క్రికెట్ ఆణిముత్యం త్రిష మన జిల్లా వాసి కావడం మనకెంతో గర్వకారణమని మరియు ఎంతో మంది యువత కి స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ టోర్నమెంట్ దిగ్విజయం కావాలని, నిర్వహకులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, నిరంజన్ కోచ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# స్వామివారికి పట్టువస్త్రాలు అందజేత

రుద్రంపూర్, ఫిబ్రవరి 27 – ప్రభాతవార్త:



మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలోని గౌతంపూర్ రామాలయంలో ప్రేంకుమార్, శ్రీదేవి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు రవీందర్, ఆలయ అర్చకులకు వీటిని అందించారు. ఇదేకాక శివాలయం శంకుస్థాపన నుంచి ఆలయానికి అన్ని విదాలుగా సహకరిస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఏ విధమైన సహాయం కోరినా తమవంతు బాధ్యతగా ముందుకొచ్చి సహాయం చేస్తున్నారన్నారు.

# ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్..

**-బోనకల్ లో నూరు శాతం పోలింగ్**

**-మధిర లో 96.55శాతం**

మధిర ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ మధిర నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసింది. మధిర నియోజకవర్గంలో మొత్తం 367 మంది ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా మధిర మండల కేంద్రంలో ఓటర్లుగా 203 మంది నమోదు చేసుకోగా, వీరు ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను పట్టణంలోని టి వి ఎం స్కూల్లో పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేశారు. మధిర మండలంలో మొత్తం 203 మంది టీచర్ ఓటర్లు ఉండగా, 196మంది(96.65) తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బోనకల్ మండలంలో 34 మంది కి గాను నూరు శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎరుపాలెం మండలంలో 59 మంది ఓటర్లు ఉండగా 55 మంది ఓటు వేశారు. చింతకాని మండలంలో 36 మందికి గాను 32 మంది ముదిగొండ మండలంలో 35 కి గాను 32 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న 367 మంది ఓటర్లకు గాను 349 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. బోనకల్ చింతకాని ముదిగొండ ఎరుపాలెం మండలాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ ఓటు ఖమ్మం కేంద్రంగా నమోదు చేసుకోవడంతో ఆయా మండలాల పరిధిలో ఓటర్లుగా అతి తక్కువ సంఖ్యలో ఉండడం గుర్తించాల్సిన అంశం. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకుగాను సహాయ రిటర్నింగ్ అధికారులు పోలీసు యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఉపాధ్యాయ సంఘాలు వారి వారి అభ్యర్థుల గెలుపు కోసం చివరి ప్రయత్నాల లో భాగంగా ఓటింగ్కు వచ్చే ఉపాధ్యాయులను తమ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించడం కనిపించింది. గత ఎన్నికల్లో ఈ సెగ్మెంట్ పరిధిలో యుటిఎఫ్ అభ్యర్థిగా ఉన్న పూల రవీందర్ కు అనుకూల ఓటింగ్ పడినట్లు తెలుస్తుండగా ఈ విడత జరిగిన ఎన్నికలు హోరాహోరీగా పి ఆర్ టి యు టీఎస్ యుటిఎఫ్ సంఘాల అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది అని చెప్పవచ్చు.






# ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగు

బోనకల్, ప్రభాతవార్త :

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ కేంద్రాన్ని జోనల్ ఆఫీసర్ కే విజయభాస్కర్ రెడ్డి, తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ లు పర్యవేక్షించారు. మండల వ్యాప్తంగా 34 మంది ఓటర్లు ఉన్నారు. 100 పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల అధికారుల ఆదేశానుసారం ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై మధుబాబు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.



# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

**- మండలంలో 88.8 శాతం**

చింతకాని ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



ఖమ్మం, నల్గొండ ,వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ చింతకాని లో ప్రశాంతంగా ముగిసింది. మండలం లో మొత్తం 36 మంది ఓటర్లు ఉన్నారు. వీరు ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను చింతకాని జిల్లా పరిషత్ స్కూల్లో పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 36మంది టీచర్ ఓటర్లు ఉండగా, 32 మంది(88.80) తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ 36 లో 4 గురు లో ఒక్కరు చనిపోవడంతో మిగిలిన ముగ్గురు ఓటు హక్కును వినియోగించుకోలేదు 32మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకుగాను సహాయ రిటర్నింగ్ అధికారులు పోలీసు యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఉపాధ్యాయ సంఘాలు వారి వారి అభ్యర్థుల గెలుపు కోసం చివరి ప్రయత్నాల లో భాగంగా ఓటింగ్ కు వచ్చే ఉపాధ్యాయులను తమ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించడం కనిపించింది. గత ఎన్నికల్లో ఈ సెగ్మెంట్ పరిధిలో యుటిఎఫ్ అభ్యర్థిగా ఉన్న అలుగుబెల్లి నర్సిరెడ్డికి అనుకూల ఓటింగ్ పడినట్లు తెలుస్తుండగా ఈ విడత జరిగిన ఎన్నికలు హోరాహోరీగా టీఎస్ యుటిఎఫ్ సంఘాల అభ్యర్థకు ఎక్కువగా ఓట్లు పడ్డాయని ప్రచారం నెలకొందని చెప్పవచ్చు.

# టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డి గెలుపు ఖాయం

టేకులపల్లి, ప్రభాతవార్త:



నల్గొండ,ఖమ్మం,వరంగల్ జిల్లాల నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగువెల్లి నర్సిరెడ్డి గెలుపు ఖాయమని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి గురువారం టేకులపల్లిలో జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి హెల్ప్ డెస్క్ ను సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడుతూ అలుగుబెల్లి నర్సిరెడ్డి గత ఆరు సంవత్సరాలలో ఉపాధ్యాయుల,సిఆర్టిల,అధ్యాపకుల,లెక్చరర్ల సంక్షేమం కోసం మరియు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేశారు కనుక ఓటర్లందరూ నమ్మకంతో ఓటు వేశారని,భవిష్యత్తులో కూడా ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధి కోసం మరియు అధ్యాపక,ఉపాధ్యాయుల సంక్షేమ కోసం కృషి చేస్తారని అన్నారు. ఉద్యమ సంఘాలైన టీఎస్ యుటిఎఫ్ టిపిటిఎఫ్ నర్సిరెడ్డి గెలుపు కోసం నిస్వార్థంగా కృషి చేశారని,వారందరి నమ్మకాలను నిలబెడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్ నాయక్, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కిషోర్ సింగ్,జిల్లా ఉపాధ్యక్షురాలు వి.వరలక్ష్మి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.మాన్సింగ్,డి.హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి ద్వారా స్వల్పకాలిక రుణాలు

ములకలపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



మండల కేంద్రం ములకలపల్లిలో గల డిసిసి బ్యాంక్ ద్వారా స్వల్పకాలిక రుణాలు అందుబాటులో ఉన్నాయని బ్యాంక్ మేనేజర్ సతీష్ గురువారం పేర్కొన్నారు. స్థానిక బ్రాంచ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రాఫ్‌లోన్స్, గేదెల లోన్స్‌లలో దాదాపు 200ల లోన్స్ వాయిదా మీరి రూ.3.30కోట్లు ఉన్నాయని అన్నారు. అదే విధగా గేదెల లోన్‌లు రూ.53లక్షలు, ఎస్‌జిహెచ్ డ్వాక్రా రుణాలు వాయిదా మీరి ఉన్నాయని పేర్కొన్నారు. వినియోగదారులు రుణాలు, మార్టిగేజ్ రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. డిపాజిట్‌లపై అత్యధిక వడ్డీ చెల్లించుచున్న ఏకైక బ్యాంక్ డిసిసి బ్యాంక్ అని వీటితో పాటు గోల్డ్‌లోన్ అత్యధికంగా గ్రాముకి రూ.5800లు ఇవ్వడం జరుగుతుందని కావున కావున మండలంలోని ప్రజలు డిసిసి బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

# ప్రశాంతంగా ముగిసి ఎమ్మెల్సీ ఓటింగ్

ములకలపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి గాను మండల కేంద్రం ములకలపల్లిలో గురువారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 9గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 4గంటలకు ముగిసింది. మొత్తం 26 మంది ఓపాధ్యాయ ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 12 మంది, స్త్రీలు 10 మంది ఓటు హక్కును వినియోగించుకోగా మండలంలోని 96శాతం పోలింగ్ నమోదు కాబడినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ రాజశేఖర్ తన సిబ్బందితో కలిసి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఓటింగ్ పూర్తయిన అనంతరం బ్యాలెట్ బాక్స్‌ను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించినట్లు అధికారులు పేర్కొన్నారు.

# హోరాహోరీగా కబడ్డీ పోటీలు..

**- రెండవ రోజు ముప్పై జట్లు తలపడిన వైనం**

**- నేతాజీ ఆధ్వర్యంలో 44 ఏళ్లుగా సాగుతున్న పోటీలు**

చింతకాని ప్రభాతవార్త ఫిబ్రవరి 27:



మండల పరిధిలోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు గురువారం హోరా హోరీగా జరిగాయి రంగారెడ్డి కొత్తగూడెం,గుంటూరు వరంగల్, కృష్ణా బయ్యారం జట్లు మధ్య హోరాహోరీగా తలపడ్డాయి గురువారం ఉదయం నుండి ప్రారంభమైన కబడ్డీ పోటీలు రాత్రి ఫ్లడ్ లైట్ల వెలుతురు లో ఈ ఆటలు కొనసాగాయి .ఈ క్రీడా పోటీలు చూడటానికి వందలాది మంది క్రీడాఅభిమానులు ఆసక్తి తిలకిస్తూ కేరింతలు నడుమ ఈ పోటీలు నిర్వహించారు .రాష్ట స్థాయి పి ఈ టీ ల పర్యవేక్షణ లో క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి 44 ఏళ్ల సుదీర్ఘకాలం పాటు నేరేడ లో దుసరి నేతాజీ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుంది ఈ క్రీడా కారులు కు భవాని హాస్పిటల్ అధినేత డాక్టర్ రవి కుమారు, వశిష్ట హాస్పిటల్ డెంటల్ సర్జన్ లక్ష్మణ్ ఉచిత బోజన వసతి కల్పించారు.

# ఘనంగా స్వామివారికి ఊరేగింపు

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 27 – ప్రభాతవార్త:

దేవాదాయ ధర్మాదాయ శాఖభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణం విజయ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం నుండి 28.02.2025 శుక్రవారం వరకు 5 రోజులు జరుగుచున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి పాంచాహ్నిక దివ్య కళ్యాణ మహోత్సవములలో భాగంగా గురువారం ఉదయం 6 గంటలకి మంగళ వాధ్యములు, తీర్థపు బిందె, నిత్యార్చనలు ప్రాతఃకాల హోమములు, విశేష హోమములు, రుద్ర హోమములు, సూక్త హోమములు, బాలీహారణ తదుపరి తీర్థ ప్రసాద వితరణ జరిగినవి.సాయంత్రం 6 గంటలకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారికి నంది వాహనము పై ఊరేగింపు కార్యక్రమం నిర్వహించబడినది. ఇట్టి కార్యక్రమాలలో ఆలయ ఈవో, అర్చక, సిబ్బంది మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు.





# మార్చి 10వ తేదీ నాటికి మ్యూజియం పనులు పూర్తి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

పర్యాటకులు సందర్శించడానికి ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను సర్వ సుందరంగా వీక్షకులకు తన్మయత్వం చెందేలా ముస్తాబు చేస్తున్నందున దానికి సంబంధించిన పనులు మార్చి 10వ తేదీ నాటికి పూర్తి కావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం సాయంత్రం మ్యూజియం కమిటీ సభ్యులతో కలిసి మ్యూజియం పరిసరాలలో ఏర్పాటు చేస్తున్న బాక్స్ క్రికెట్ గ్రౌండ్ మరియు సందర్శకులకు వివిధ రకాల తినుబండారాల కొరకు సిద్ధం చేసిన పరిసరాలను బోటింగ్ సౌకర్యం కొరకు తయారుచేసిన చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క పని పెండింగ్ లేకుండా మార్చి 10వ తేదీ వరకు పూర్తి కావాలని, పాతకాలపు ఇండ్లలో కావలసిన వస్తువులు సమకూర్చాలని, అన్ని తెగలకు సంబంధించిన ఆచారా వ్యవహారాలు, కట్టుబాట్లు, సాంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించి బుక్లెట్ తయారు చేయించాలని, పాతకాలపు ఇంటి లోపల బయట కోయ భాషలో స్వాగతం పలికే పెయింటింగ్ వేయించాలని, మ్యూజియం ప్రాంగణం పరిధి మొత్తం విద్యుత్ కాంతులతో ప్రతిబింబించే విధంగా విద్యుత్ లైట్లు అమర్చాలని అన్నారు. ఖాళీగా ఉన్న గోడల పైన గిరిజనులకు సంబంధించిన ఫ్యామిలీ ఫోటోలు చిత్రీకరించాలని, ఇంకా ఏమైనా పాతకాలపు గిరిజనుల వస్తువులు ఉంటే త్వరితగతిన సేకరించాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ ఓ ఉదయభాస్కర్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, డి ఈ హరీష్, జేడీఎం హరికృష్ణ, స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.





# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# ఉపాధి పనుల వద్ద సౌకర్యాలు కల్పించాలి

**-అదనపు కలెక్టర్ (లోకల్‌బాడీస్), జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పని వద్ద సౌకర్యాలు కల్పించాలని కూలీలకు నీడ, మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులోకి ఉంచాలని, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన అధికారులకు ఆదేశించారు.







దుమ్ముగూడెం మండలంలోని బట్టిగూడెం, మహదేవపురం, గ్రామపంచాయతీలలో ఉపాధి పనులు చేస్తున్న ఫామ్‌పౌండ్స్, పనులను ఆమె గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో ఆమె మాట్లాడుతూ .. రోజువారీ వేతనం రూ.300లు వచ్చేలా కొలత ప్రకారం పనిచేయాలని ఆమె తెలిపారు. రోజువారీ రూ.300లు కూలీకు రావాలంటే పనిలో కొలతలు ఇచ్చి ఉపాధి పనులు చేయించాలని టెక్నికల్ సిబ్బందిని ఆదేశించారు. అలాగే ఉపాధి పనులు చేసే ప్రదేశంలో కూలీలకు సౌకర్యాలు కల్పించాలని ఆమె ఆదేశించారు. గ్రామంలో మంచినీటి సమస్య ఉందా అని కూలీలను ఆమె అడడగా మిషన్‌భగీరథ ద్వారా మంచినీరు సరిగ్గా రావడం లేదని ఆమె దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ విషయమై స్థానిక ఎంపీడీవో మిషన్ భగీరథ ఇంజనీర్‌లతో మాట్లాడి మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని, ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మహదేవపురం గ్రామంలో మునగ ప్లాంటేషన్ పనులను పరిశీలించి రైతులకు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బీ.రామకృష్ణ, ఏపీవో సుకన్య, ఈసీలు అప్పారావు, రాజు, మిషన్ భగీరథ ఇంజనీర్లు ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలంలోని టూరిజం కేంద్రాలను అభివృద్ధి చేయండి

**-టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌ను కోరిన ఎమ్మెల్యే డా.తెల్లం**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం నియోజకవర్గంలోని టూరిజం కేంద్రాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర టూరిజం, హోటల్స్ డెవెలప్‌మెంట్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డిని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు కోరారు. గురువారం భద్రాచలం పర్యటనకు వచ్చిన పటేల్ రమేష్‌రెడ్డిని ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు స్థానిక హరిత టూరిజం హోటల్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని టూరిజం కేంద్రాలపై వివరించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పచ్చని చెట్టుకు గొడ్డలి వేటు

**చెట్లు నరకడంపై గ్రామస్థుల ఆగ్రహం**

**పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కార్యదర్శి రాజు**

**కల్లూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి హరితహారం పేరుతో గ్రామాల్లో, పట్టణాలలో పల్లె ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకుంటుంది. అయితే కొందరు అక్రమార్కులు స్వార్ధపూరితమైన ఆలోచనలతో ఉన్న చెట్లని నరకడం తీవ్ర ఆగ్రహానికి లోను చేస్తుంది. ఏకంగా ప్రభుత్వ కార్యాలయంలోనే ఇలా జరగడం ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తుందని ఇది గ్రామమేనా ఎవడికి ఇష్టం వచ్చినట్లు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని అడిగే నాథుడు లేడానా అనే చర్చ గ్రామంలో మొదలైంది. ఆ ఊరే పేరువంచ గ్రామం. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని పేరువంచ గ్రామపంచాయితీ కార్యాలయంలో పట్టపగలే గుర్తు తెలియని వ్యక్తులు కొందరు 30 సంవత్సరాల పెద్ద చెట్టును నరికి ఎత్తుకుపోయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి హరితహారం పేరుతో మొక్కలు నాటిస్తుంటే ఉన్న మొక్కలు నరకడం ఏంటని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కీసర రవీందర్‌రెడ్డి, మెంతుల అనిల్‌లు ప్రశ్నించారు. గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏ సభలు, సమావేశాలు పెట్టుకున్న చక్కటి నీడనిచ్చే చెట్లు ఉండటం చాలా సంతోషం. కాసులకు కక్కుర్తిపడి ఆ సంతోషం వద్దనుకున్నారు ప్రబుద్ధులు. ఏకంగా గ్రామపంచాయితీ కార్యాలయంలోనే మొక్కలు నరకడంపై గ్రామస్తులందరూ కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





ఎవరైతే చెట్లను నరికారో దాని దీని వెనుక ఎవరున్నారు అన్న దానిపై గ్రామస్థులు ఆరా తీస్తున్నారు. నడి ఊర్లో పట్టపగలే గ్రామపంచాయితీలో ఇట్లాంటి దారుణాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఇంకా ఏమైనా చేయడానికి వెనకాడరని దీన్ని మొగ్గలోనే తుంచి వేయాలనే ఆలోచనతో గ్రామస్థులు అందరూ కూడా నడుం బిగించినట్లు తెలుస్తోంది. గతంలో ఎప్పుడు ఇలాంటివి జరగలేదు. దీనికి అడ్డుకట్ట వేయకపోతే అడ్డూ అదుపు లేకుండా కొత్త సాంప్రదాయానికి తెరలేపే అవకాశం ఉందని తీవ్రంగా మండిపడ్డారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒకరు ముగ్గు వెంకటాపురం చెందిన వారు కాగా ఒకరు ముత్తగూడెం నకు చెందిన వ్యక్తి చెట్లను నరికినట్లు తెలిపారు. అయితే వీరు చెపితే సరికారో వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తే నిజనిజాలు బయటపడే అవకాశం ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ విషయమై గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజును వివరణ కోరగా గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో చెట్లు యొక్క కొమ్మలు, రామాలయం ప్రహరిగోడ నిర్మాణానికి గంగుల సీతారావమ్మ ఇంటి పైకి వెళ్ళిన కొమ్మలను తొలగించాలని వారు దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ నెల 20న మా సిబ్బందితో దగ్గర ఉండి అడ్డుగా వచ్చిన కొమ్మలను తొలగించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 21వ తేదీన నేను సెలవులో ఉండగా మాకు తెలియకుండా గ్రామపంచాయితీ సిబ్బంది ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చెట్లను నరికి వాటిని ఎత్తుకెళ్ళారు. మరుసటి రోజు నేను ఆఫీస్‌కు వచ్చి చూడగా చెట్లు పూర్తిగా తొలగించబడిన విషయం మా సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ విషయమై ఎంపిడిఓకు సమాచారం ఇవ్వడంతో వారి ఆదేశాలతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఈ నెల 22న ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. చెట్లు నరికిన వ్యక్తులను గుర్తించి విచారణ జరిపి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరానని ఆయన వివరణ ఇచ్చారు.

# బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం





**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**







**ముగిసిన ఎమ్మెల్సీ ఎనికల పోలింగ్**

**ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 93.55శాతం నమోదు**

**ఖమ్మంలో స్వల్ప వివాదం**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 93.55శాతం పోలింగ్ నమోదైంది. 2019లో జరిగిన ఎన్నికల్లో 90.40శాతం నమోదు కాగా ఈ సారి అంతకు మించి ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు 25797 మంది ఓటర్లు ఉండగా 24133 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత ఎన్నికల్లో 20,888 మందికి గాను 18,844 మంది ఓటు వేశారు. ఈ సారి ఖమ్మం జిల్లాలో 4089 మందిక గాను 3804 మంది గాను మంది అంటే 93.3శాతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2022 మంది ఓటర్లు గాను 1859 మంది అంటే 91.9శాతం ఉపాధ్యాయ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే గత ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో 86శాతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 80శాతం మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఈ సారి భారీ స్థాయిలో ఉపాధ్యాయులు ఓట్లు వేశారు. గత ఎమ్మెల్సీగా ఉన్న యుపిఎఫ్‌కు చెందిన నర్సిరెడ్డి మళ్లీ పోటి చేయగా బిజెపి నుంచి సర్వోత్తమ్‌రెడ్డి పిఆర్‌టియు మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్సీ పూల రవీందర్ స్వతంత్ర్య అభ్యర్థిగా రంగంలోకి దిగారు. వీరితో పాటు మరో 16 మంది ఈ ఎన్నికల్లో తల పడుతున్నారు. గురువారం ఉదయం 8.00గంటల నుంచి సాయంత్రం 4.00గంటల వరకు పోలింగ్ జరిగింది. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను అత్యంత భద్రత నడుమ కౌంటింగ్ కేంద్రమైన నల్గొండకు తరలించారు. కౌంటింగ్ వచ్చే నెల 3వ తేదిన జరగనుంది. ఈ ఎన్నికల్లో పోటి ప్రధానంగా ఈ ముగ్గురు మద్యే ఉండే అవకాశం ఉంది. పోలింగ్ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని 12 జిల్లాల పరిధిలో ఎక్కడ ఎలాంటి ఆవాంఛనీయ సంఘటన జరగలేదు. జిల్లా కేంద్రమైన ఖమ్మంలోని రిక్కాబజార్ పోలింగ్ కేంద్రం వద్ద బిజేపి, యుటిఎఫ్ సంఘాల నాయకుల మద్య తోపులాట జరిగింది. యుటిఎఫ్‌కు మద్దతుగా ఉపాధ్యాయ సంఘ నేతలతో పాటు సిపియంకు చెందిన యర్రా శ్రీకాంత్, ఖమ్మం పట్టణ కార్యదర్శి విక్రమ్‌తో పాటు మరికొందరు కార్యకర్తలు యుటిఎఫ్ ఎన్నికల శిభిరంలో విక్రమ్ తదితరులు అలాగే బిజేపి అభ్యర్థికి మద్దతుగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ తదితరులు తమ శిభిరంలో ఉండి పోలింగ్‌కోసం వచ్చే ఉపాధ్యాయ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా రెండు శిభిరాల్లో ఉన్న కార్యకర్తల మద్య తోపులాట జరిగింది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను సముదాయింప చేశారు. బిజేపికి చెందిన కార్యకర్తను పోలీసులు జీబు ఎక్కించి తీసుకువెళ్లే ప్రయత్నం చేయగా కార్యకర్తలు వాహనానికి అడ్డు తగిలి ఆందోళన చేశారు. తదనంతరం ఇరు వర్గాలకు చెందిన నాయకులను పోలీసులు శాంతింపచేశారు.

# నేనిప్పటికీ ఆ మంత్రి అనుచరుడినే ?

**పూసుగుంట అటవీ పనులు నాకు ఆయనే అప్పగించారు**

**ఓ సీనియర్ నాయకుడి పరోక్ష బెదిరింపులు**

**అధికారుల మెడకు చుట్టుకుంటున్న కాంగ్రెస్ వర్గపోరు**

**ఆర్అండ్‌బితో అటవీశాఖ ములాఖత్ ?**

**ఆర్ఎఫ్ ఇసుక దోపిడీపై వేగమేది**

**ఎన్‌జిటిలో ఫిర్యాదుకు రంగం సిద్ధం**

**ఆ సరుకు ఎక్కడిదో తెలుసుకోవాలన్న ఎఫ్‌డిఓ**

**వందల టన్నులు తోలుతున్నప్పుడు గార్డులు ఎక్కడున్నారు**

**ముత్యాలమ్మతల్లి విషయంలో ఉన్న శ్రద్ధ ఇక్కడ ఏమయింది**

**కోడిపుంజుల వాగే ప్రధాన సాక్షి**



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

పూసుగుంట అటవీప్రాంతంలో అక్రమంగా సేకరించిన వందలాది టన్నుల ఇసుక వ్యవహారం కొత్తమలుపు తిరిగింది. దశాబ్దాలకాలంగా ఈ మార్గంలో గిరిజనులకు రవాణా సదుపాయం లేక నానా అవస్థలు పడ్డారు. ప్రభాతవార్త ఈ కష్టాలపై అనేకమార్లు కథనాలను అందించింది. ఏదో ఒకటి చేసి రహదారి నిర్మించాలని పోరాటం చేయడంలో మేమే ముందున్నాం. ప్రస్తుత లేదా గత ప్రభుత్వాల్లోని మంత్రులు, ఎంఎల్ఎలు అనేకమంది సాగించిన కృషి ఫలితంగా ఈ కల ఇప్పటికి సాకారమైంది. ఐతే ఇప్పుడు ఇక్కడ సాగుతున్న అక్రమాలపై వరుస కథనాలను ఎందుకు ఇస్తున్నామంటే., సంబంధిత ఇంజనీర్లు సాగిస్తున్న బరితెగింపు విధానాలమూలంగా అదే అమాయక గిరిజనుల ప్రయోజనాలు దెబ్బతింటాయి. రహదారి నిర్మాణంలో భాగమైన పలు కాంక్రీట్ వర్కులకు "గోదావరి ఇసుకను మాత్రమే" వినియోగించాలని ప్రభుత్వం నిర్దేశిస్తే., మరి ఇక్కడ మాత్రం చుట్టుపక్కల వాగువంకల్లోని ఇసుకని తోడేసి తెచ్చి కట్టేస్తే మరి నాణ్యతలోపించదా. భవిష్యత్తులో ఈ నిర్మాణాల వల్ల గిరిజనులకు నష్టం జరగదా ? నదిలోని ఇసుకకు మీకు డబ్బులు ఇస్తున్నప్పుడు మీరిలా చేయడం గిరిజన ద్రోహం కాదా ? అందువల్ల మా వార్తలు రహదారి నిర్మాణానికి వ్యతిరేకం కాదు, మా ఆరాటం కేవలం నాసిరకపు నిర్మాణాలమీద మాత్రమేనని చెప్పడానికి ఈ ముందు మాటను గిరిజనులకు విన్నవించుకుంటున్నాం. ఇక విషయంలోకి నేరుగా వద్దాం.

### అటవీశాఖ యంత్రాంగం మెలకువగా లేదా ?

పూసుగుంట రిజర్వ్‌ఫారెస్ట్‌లో విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు జరిగాయి. మూడు ప్రాంతాల్లో నడుస్తున్న కాంక్రీట్ పనుల ప్రదేశంలో పెద్దఎత్తున నిల్వలు పెట్టారు. ఇంతకుముందే చెప్పినట్లు కోడిపుంజుల వాగు, పెద్దచెర్వుల నుంచి ఈ ఇసుకను భారీ ఎత్తున సేకరించినట్లు అక్కడి గిరిజనులే చెబుతున్నారు. ఇంతపెద్ద మొత్తంలోని సరుకు సమీకరణ అనేది రహస్యంగా జరిగింది కాదు. ఎక్కడో ఏదో మారుమూల ఎవరో ప్రైవేటు వ్యక్తులు ఒకటీఅరా ట్రాక్టర్లతో ఇసుకను తవ్వేసుకుంటే ఈవిషయాన్ని పసిగట్టలేకపోయారంటే అర్థం ఉంది. కానీ ఇది ఆర్గనైజ్డ్‌గా జరిగింది. పెద్దఎత్తున ఇసుక తవ్వకాలు పట్టపగలే జరిగినప్పుడు అటవీశాఖ ఎక్కడ కూర్చున్నదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో చాలినంతమంది సిబ్బంది ఉన్నారు. చీమచిటుక్కుమంటే ఉలిక్కిపడి లేచేంత నిష్ణాతులైన గార్డులువీళ్ళు. మరి అలాంటిది ఇంత తంతుని ఎలా కనిపెట్టలేకపోయారు? తమపైని అధికారులకు ఎందుకు నివేదించలేకపోయారు ? ఇక్కడ ఎవరిది లోపం. నిజంగా తెలియదా తెలిసీ ఆర్అండ్‌బితో కిందిస్థాయి సిబ్బంది చేతులు కలిపారా అనేది కూడా తేలాలి. ఎందుకంటే వినాయకపురం చిలకలగండి ముత్యాలమ్మవారి ఆలయం ఎదురుగా ఎప్పుడో దశాబ్దాల కాలం క్రితం నిర్మించిన "షెడ్డుల మరమ్మతులు" చేస్తుంటే., " ఇది రిజర్వ్‌ఫారెస్ట్" అంటూ ఇదే అటవీశాఖ వారు పనులను నిలిపివేసి భక్తుల ఆగ్రహానికి గురయ్యారు. రాజకీయ ప్రముఖులు అనేకమంది చెప్పినా పట్టించుకోని అధికార గణం పూసుగుంట రిజర్వ్‌ఫారెస్ట్‌లోని భారీ తవ్వకాలను మాత్రం పసిగట్టలేకపోయిందంటే వినడానికి విచిత్రంగా లేదా. ఎఫ్‌డిఓ దామోదర్‌రెడ్డిని మా స్టేట్‌బ్యూరో గురువారం రాత్రి 7.20 నిముషాలకు ఫోన్‌ద్వారా వివరణ తీసుకున్నప్పుడు ఆయన ఇలా అన్నారు. "విచారణ జరుపుతున్నాం. కొన్నిచోట్ల కొద్దిగా మరికొన్నిచోట్ల అధికంగా ఇసుక కుప్పలున్నాయని మావాళ్ళు చెప్పారు. ఇదెక్కడినుంచి వచ్చిందో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది" ఇదీ ఆయన అన్నది. అంటే ఇసుక అనే పదార్థం అడడిలోకి వెళ్ళిందని ఆయన అంగీకరించారు. అది కొద్దోగొప్పో తర్వాత సంగతి. అంతే కాదు ఆయన మాటల్లో మరో అతర్లీన అంశం దాగుంది. ఖచ్చితంగా ఆర్అండ్‌బి వాళ్ళు గోదారినుంచే తెచ్చారని మాత్రం ఆయన స్పష్టం చేయలేదు. అంటే ఆయనకు ఈరోజుకీ దీనిపై ఒక స్పష్టత లేదనే అనుకోవాలి. అంతేకాదు ప్రభాతవార్త ఈ చీకటి వ్యవహారాన్ని బయటపెట్టింది కాబట్టి, ఇప్పుడు ఆయన దీనిపై దృష్టిసారించారు. లేకపోతే అసలు పట్టించుకునే పరిస్థితే ఉండి ఉండేది కాదుకదా. పూసుగుంట వాగుల్లోంచే సేకరించారనడానికి చాలా ఆధారాలున్నాయి. ఇంతకుముందే చెప్పుకున్నట్లు శాస్త్రీయ పరిశీలన చేసినా, ఆమెటీరియల్‌లోని పెబ్బల్స్ గోదారిదా లేక వాగుదా అనేది తెలుసుకోగలిగే టెక్నాలజీ ఉండనే ఉంటుంది. చూద్దాం వీళ్ళు ఎన్నిరోజులు విచారణ చేస్తారో, చివరికి ఏం తేలుస్తారో కాలమే సమాధానం చెబుతుంది. ఇసుకకి సంబంధించి ఇలా ఉంటే "డిఎల్‌సి" తీర్మానాలకనుగుణంగానే ఈ సివిల్ వర్కులు సాగుతున్నాయా అనేది కూడా తర్వాతి సంచికల్లో వెల్లడించడం జరుగుతుంది.

### ఎన్‌జిటిలో ఫిర్యాదు

ఈ వ్యవహారం చిలికి చిలికి గాలివాన అవుతున్నది. రాజకీయ దుమారం చెలరేగుతున్నది. నియోజకవర్గంలోని అధికార కాంగ్రెస్‌లో నివురుకప్పిన నిప్పులా లోలోపల రాజుకుంటున్న మనస్పర్థలు ఈ కాంట్రాక్టు వ్యవహారాన్నికొత్తమలుపులు తిప్పుతున్నాయి. ఓ సీనియర్ పాత్ర ఇప్పుడు తెరమీదకు వచ్చింది. అడవిలోని ఈ కాంట్రాక్టు పనులను అతనే చేజిక్కించుకున్న విషయం బహిరంగమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈయన రాజకీయం అనేక వివాదాలు రేపింది. రాష్ట్రంలోని ఓ మంత్రి ఇతన్ని దగ్గరకు రానీయడానికి కూడా ఇష్టపడలేదని ప్రచారం జరిగింది. కాగా ఇప్పుడు అదే వ్యక్తి కొందరికి ఫోన్‌చేసి, ఓ మంత్రి సిఫార్సు మేరకే తాను పూసుగుంట అడవిలోని సివిల్‌వర్కులు చేస్తున్నానని, వాగుల్లోని ఇసుక కూడా తన నిర్వాకమేనని బయటపడిపోవడంతో కాంగ్రెస్ రాజకీయం వేడెక్కింది. నియోజవర్గ రాజకీయం ప్రస్తుతం రెండు అధికార కేంద్రాలుగా విడిపోయి పనిచేస్తుండగా, సదరు అటవీకాంట్రాక్టర్ ఈరెండిట్లో ఎవరితో చీకటి ఒప్పందాలు కుదుర్చుకున్నారో తెలియక నానా గందరగోళమవుతున్నది. దీంతో ఆ బలమైన శిబిరం మాత్రం ఈవిషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్నది. అటవీశాఖ మీద "ఎన్‌జిటిలో" కేసు వేసేందుకు సమాలోచనలు చేస్తున్నది. ఆర్అండ్‌బి కూడా పార్టీ అవుతుంది. ఈ రెండు బలమైన రాజకీయ శిబిరాల మధ్యన అటు అటవీశాఖ ఇటు ఆర్అండ్‌బిలు ఇరుక్కుపోయారు. రేపటినుంచీ మరిన్ని ఆసక్తికర అంశాలను వెల్లడించడం జరుగుతుంది.

# మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**- మణుగూరు ఏరియా సేవాఅధ్యక్షురాలు దుర్గం సుమతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏరియా సేవాఅధ్యక్షురాలు దుర్గం సుమతి అన్నారు. ఆమె గురువారం మణుగూరు ఏరియా పీవీకాలనీ సేవాభవన్‌లో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవేడుకల ఏర్పాట్ల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిసంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా మార్చి 8న అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలను బంగ్లాస్ ఏరియాలోని ఇల్లందుక్లబ్ నందు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా మార్చి 5న భద్రాద్రి స్టేడియంలో మహిళలు, యువతులకు ఆటలపోటీలు నిర్వహించనున్నట్లు, 8న పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా బంగ్లాస్ ఏరియాలోని ఇల్లందుక్లబ్ నందు సేవాసమితిసభ్యులు, సేవాట్రైనర్స్, సింగరేణి మహిళా ఉద్యోగులు, ఉద్యోగ కుటుంబసభ్యులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్‌వెస్లీ, సేవాసెక్రెటరీ షాకీరాబేగం, లేడీస్‌క్లబ్, సేవా సభ్యులు శ్రీదేవి, హారతి, స్వాతి, సరిత, సంధ్యారాణి, ఖతర్, శోభారాణి, రేణుక, మాధవి, కనకలక్ష్మి, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేయాలి

**- పినపాక ఎమ్మెల్యేకు తోగ్గూడెం సమ్మక్క-సారలమ్మ ఆలయకమిటీ వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27 ః



మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామంలోని శ్రీసమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల ఆలయప్రాంగణంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, శాశ్వతఫ్లెడ్‌లైట్లు ఏర్పాటుచేయాలని కోరుతూ ఆలయకమిటీ, పూజారుల ఆధ్వర్యంలో గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27 ః



మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఈ నెల 28న డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కె.శ్యాంసుందర్ గురువారం తెలిపారు. సాయంత్రం 3గంటల నుంచి 4గంటల వరకు మణుగూరు డిపో పరిధిలోని అశ్వాపురం, పినపాక, కరకగూడెం, మణుగూరు మండలాల ప్రజలు డిపో అభివృద్ధి, సౌకర్యవంతమైన ప్రయాణాలు తదితర అంశాలు, సమస్యలపై సలహాలు, సూచనలు అందించాలని కోరారు. అమూల్యమైన సలహాలు, సూచనల కోసం 9959225963 నెంబరుకు ఫోన్‌చేయాలని ఆయన తెలిపారు.

## సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీగార్డులతో వెట్టిచాకిరీ పనులు

**- ఐఎఫ్‌టీయూ నాయకులు మంగీలాల్**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ప్రైవేటుసెక్యూరిటీగార్డులతో వెట్టిచాకిరి పనులు చేయిస్తున్నారని, సెక్యూరిటీగార్డు విధులు కాకుండా ఇతరపనులు చెప్పడం దారుణమని మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ నాయకులు ఆంగోత్ మంగీలాల్ అన్నారు. ఆయన గురువారం పొట్టభాగం పగిలి రక్తస్రావంతో సింగరేణి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పి.వీరబాబు అనే ప్రైవేటు సెక్యూరిటీగార్డును పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మణుగూరు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ప్రైవేటు సెక్యూరిటీగార్డులపట్ల వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదన్నారు. సెక్యూరిటీ డ్యూటీలకు భిన్నంగా వెట్టిచాకిరీపనులు చేయించడం వల్లనే పి.వీరబాబు అనే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుకు ఆపరేషన్ అయినభాగంలో పొట్టపగిలి రక్తస్రావమైందన్నారు. అతనికి మెరుగైన వైద్య సౌకర్యం అందజేయాలన్నారు. ఇప్పటికైనా సెక్యూరిటీ ఆఫీసర్ తీరుమార్చుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు రాంఅవతార్, భరత్, సుధాకర్, రాజేష్, శ్రీకాంత్, నర్సింహారావు, శ్రీను, రబ్బానీ, వీరబాబు, రంగారెడ్డి, శ్రీను, సుధీర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో 90.98 శాతం ఎమ్మెల్సీ పోలింగ్ నమోదు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27 ః



మణుగూరులో గురువారం ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికకు అధికారులు ఏర్పాటుచేయగా మండలంలోని 111మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండలంలో 122మంది ఓటర్లకు గాను 111మంది తమ ఓటుహక్కును మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్‌హైస్కూలులో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో వినియోగించుకున్నట్లు, 90.98 శాతం పోలింగ్ నమోదైనట్లు మణుగూరు తహసీల్దార్ తెలిపారు. మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో సీఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు ప్రసాద్, రంజిత్‌లు తమ సిబ్బందితో పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. ఈ పోలింగ్ ముగిసిన వెంటనే పోలింగ్ బాక్సులను నల్గొండకు తరలించినట్లు మండల ఎన్నికల అధికారులు తెలిపారు.

## నేడు పగిడేరులో మెగా హెల్త్‌క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27 ః



నేడు పగిడేరు గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఐటీడీఏ, జిల్లా వైద్యఆరోగ్యశాఖల ఆధ్వర్యంలో మెగాహెల్త్‌క్యాంప్ నిర్వహించనున్నట్లు మణుగూరు పీహెచ్‌సీ డాక్టర్ నిషాంత్‌రావు గురువారం తెలిపారు. పగిడేరు పరిసర గ్రామాల ప్రజలు ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవచ్చునన్నారు. ప్రత్యేకంగా గర్భిణీస్త్రీలకు స్కానింగ్ సౌకర్యం కలదన్నారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో స్పెషలిస్టులు, జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్, ఈఎన్‌టీ, శిశువైద్యనిపుణులు, ఆర్థోపెడిక్స్, కంటివైద్యులు, చర్మవ్యాధి నిపుణులు హాజరవుతారని, నిక్షయ్‌సివియర్‌లో భాగంగా ఛాతి ఎక్స్‌రే అందుబాటులో ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



టేకులపల్లి మండలం,కోయగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే పూనెం రామచంద్రయ్య సతీమణి శ్రీమతి.పూనెం పుల్లమ్మ గురువారం ఉదయం తుదిశ్వాస విడువగా ఆమె పార్థివ దేహానికి నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారివెంట స్థానిక మాజీ సర్పంచ్.కోరం ఉమా సురేందర్, మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్,ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ యదళ్ళపల్లి అనసూర్య, తదితరులు పాల్గొన్నారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు దుగ్గారపు వీరభద్రం నివాళులు అర్పించారు. గుగ్గల అశోక్, వట్టం నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.




## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 27:



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి గురువారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4గంటల వరకు సాగింది. వరంగల్ నల్లగొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పినపాక మండలంలో మొత్తం 35 మంది ఓటర్లు ఉండగా పోలింగ్ లో 33 మంది ఉపాధ్యాయులు పాల్గొని తమ ఓటు హక్కు ఉపయోగించుకున్నారు. 94.28 శాతం పోలింగ్ నమోదు అయింది. పోలింగ్ ప్రక్రియను మండల తాసిల్దార్ అద్దంకి నరేష్,ఎంపీడీవో సునీల్,మణుగూరు డీఎస్పి రవీందర్ రెడ్డి, ఇ బయ్యారం సి ఐ వెంకటేశ్వర్లు,ఎస్సై రాజ్ కుమార్,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రమేష్ ,గణపతి పర్యవేక్షించారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

**- 100శాతం పోలింగ్ నమోదు**

**- ఎన్నికల సరళిని పరిశీలించిన డీఎస్పీ రవీందర్ రెడ్డి**

కరకగూడెం,ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 8 గంటలకు ఎన్నికలను ప్రారంభించిన అధికారులు మండలంలోని 19 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా మధ్యాహ్నం 1 గంట సమయం వరకు మొత్తం 19 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 10 మంది మహిళా ఓటర్లు, 9 మంది పురుషుల ఓటర్లు ఉన్నట్లు మండలంలో 100శాతం పోలింగ్ నమోదు అయినట్లు ప్రొసిడింగ్ ఆఫీసర్ శంకర్ తెలిపారు. ఎన్నికల సరళిని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, కరకగూడెం ఎస్ఐ రాజేందర్, తహసీల్దార్ నాగ ప్రసాద్, ఎంపీడీవో కుమార్ పరిశీలించారు. ఎన్నికల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ కరకగూడెం ఎస్ఐ రాజేందర్ పటిష్టమైన బందోబస్తు నిర్వ హించారు.

## జోరుగా జూదం,,,?

**- స్థావరాలపై మెరుపు దాడి**

**- పట్టుబడ్డ పేకాట రాయుళ్ళు**

కరకగూడెం, ప్రభాత వార్త:

మండలంలో పోలీసులు పేకాట స్థావరాలపై దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. కరకగూడెం మండలంలోని బట్టుపల్లి గుబ్బల మంగమ్మ గుడి దగ్గర పేకాట జరుగుతోందన్న సమాచారంతో కరకగూడెం ఎస్సై తన సిబ్బందితో ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో నాలుగు సెల్‌ఫోన్లు, ఐదు బైకులు, రూ. 7,500 నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నారు .



# అంబురాన్నంటిన జన జాగరణ వేడుకలు

- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జాగరణ వేడుకలు
- అలరించిన సీరియల్ నటులు, ప్రముఖ గాయకుడు నల్గొండ గద్దర్ పాటలు
- ప్రజలు సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్యే



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లెందు పట్టణంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో బుధవారం జెకె కాలనీ సింగరేణి పాఠశాల క్రీడామైదానం (బ్లాక్ డైమండ్ స్టేడియం) లో జన జాగరణ వేడుకలు అంబురాన్ని అంటాయి. ఈ వేడుకకు కార్తీక దీపం సీరియల్ ఫేమ్ డాక్టర్ బాబుతో సీరియల్ నటులు, ప్రముఖ గాయకుడు నల్గొండ గద్దర్, మిమిక్రీ కళాకారులు హాజరయ్యారు. నల్గొండ గద్దర్ శివరాత్రి పండుగ సందర్భంగా శివుడిపై పాడిన ప్రత్యేక పాట, ఎమ్మెల్యే కోరం కనకయ్యపై ప్రత్యేక పాటను ఎమ్మెల్యే దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ ప్రజలపై శివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటూ సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జాగరణ ఎంతో భక్తిశ్రద్ధలతో ఉండాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నా రు. జన జాగరణకు అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నల్గొండ గద్దర్ తో మిమిక్రీ కళాకారులు, సీనియర్ నటుల ఆట, పాట చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇల్లందు సింగరేణి జియం వీసం కృష్ణయ్య, సేవా అధ్యక్షురాలు వీసం రమ, డిఎస్పి ఎన్. చంద్రభాను, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, మండల రాము, చిల్లా శ్రీనివాస్, పట్టణ మండల, అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, నాయకులు పడిదల నవీన్, శంకర్, ఉమా శంకర్, పొద్దుటూరి నాగేశ్వరరావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోరం అభిమానులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.



# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేత ముద్రగడ వంశీ

ఇల్లందు టౌన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



మహా శివరాత్రి జాగారంలో పాల్గొన్న భక్తుల కోసం చెరువు కట్ట పెద్దమ్మతల్లి, శివాలయం కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో టిడిపి ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ పాల్గొన్నారు. అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన వంశీ భక్తిశ్రద్ధలతో జాగారం చేసిన భక్తులకు ఇది ఎంతో శ్రేయస్కరమని అభిప్రాయపడ్డారు. కమిటీ సభ్యులు ఏటా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో కూడా కొనసాగించాలని ఆకాంక్షించారు. అన్నదానం చేయడం పుణ్య కార్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో తన వంతు సహాయం అందిస్తానని చెప్పారు. కమిటీ సభ్యులు ముద్రగడ వంశీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నదానాన్ని స్వీకరించి భక్తిభావంతో గడిపారు. శివరాత్రి సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు భక్తులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కమిటీ సభ్యులకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు చందవత్ రమేష్ బాబు ,గుల్ల మొగిలి, వెంకటేష్, ప్రవీణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళాలో పాల్గొన్న డా.సతీష్ ఖండేల్వాల్

ఇల్లందు టౌన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందుకు చెందిన గాయత్రి పరివార్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డా. సతీష్ ఖండేల్వాల్ ఉత్తరప్రదేశ్‌లోని మహాకుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణి పుణ్య నదిలో స్నానం చేసి, పితృదేవతలు, అమరవీరులు, ఋషులు, సాధువుల ఆత్మశాంతి కోసం ప్రార్థించారు. స్నానం చేయలేని భక్తుల కోసం కూడా ప్రార్థనలు నిర్వహించారు. అయోధ్య రామలలా, కాశీ విశ్వనాథ్ ఆలయాలను దర్శించి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఏర్పాట్లను ప్రశంసించారు. కాశీలో అఖిల భారతీయ పూర్వ కమిషనర్ బాబా హర్దేవ్ సింగ్ విచార్ మంచ్ సభ్యులతో అవినీతి, పర్యావరణ విధ్యపై చర్చించారు. ఈ ప్రయాణంలో ఆయనతో పాటు సంతోష్ శర్మ కూడా ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

టేకులపల్లి, ప్రభాతవార్త:

టేకులపల్లి మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4గంటల వరకు సాగింది. టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని అధికారులు పగడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఇల్లందు డిఎస్పి చంద్రభాను , టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్, ఎమ్మార్వో నాగ భవాని, బోడు ఎస్ఐ పి .శ్రీకాంత్ వాళ్ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఉపాధ్యాయులు తమ ఓటు వినియోగించుకున్నారు. మండల పోలింగ్ స్టేషన్ పరధిలో 134ఓట్లు ఉండగా 117 ఓట్లు పోలయ్యాయి. 87 పోలింగ్ నమోదయింది. పురుషులు 77, మహిళలు 40 తమ ఓటునువినియోగించుకున్నారు.



# పదవి విరమణ చేసిన సిబ్బందికి వీడ్కోలు కార్యక్రమం

టేకులపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



కోయగూడెం ఓసి లో ఎలక్ట్రిషన్ ల పదవి విరమణ గురువారం నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమం పివో కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. వారికీ పిఓ, మేనేజర్ లు పూలమాల, శాలువలతో సత్కరించి జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రిషన్స్ గా భద్రతతో కోయగూడెం ఓపెన్ కాస్ట్ కు వారు చేసిన సేవలను కొనియాడారు. క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్నలను పొందారన్నారు.. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని, వారి జీవితంలో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారుఅనంతరం గజ మాలలతో ఘనంగా సత్కరించి సన్మానించిన ఎలక్ట్రిషన్ సిబ్బంది. మరియు వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు, కుటుంబ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, మేనేజర్ సవోరాబ్ సుమన్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీకాంత్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ నాగేషు, ఐఎన్టియుసి పిట్ సెక్రటరీ అశోక్ కుమార్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సర్వర్, ఐఎన్టియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ భూక్యా నాగేశ్వరావు, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బాసు, సూరి, చారి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఎఫ్ డి ఓ కార్యాలయం ఎదుట న్యూడెమోక్రసీ ధర్నా

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

తునికి ఆకు సేకరణ కొరకు ప్రభుత్వం వెంటనే టెండర్లను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎమ్ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గురువారం ఇల్లందు ఎఫ్ డి ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, గుండాల మాజీ ఎంపీపీ ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వేసవికాలంలో గిరిజన ప్రజలకు జీవనాధారమైన తునికి ఆకు సేకరణకు ప్రభుత్వం టెండర్లు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం టెండర్లను నిర్వహించి తునికి ఆకు మోడెం కొట్టించాలని వారు డిమాండ్ చేశారు. 50 తునికి ఆకుల కట్టకు 5 రూపాయలు చెల్లించాలని, పెండింగ్లో ఉన్న బోనస్ ను చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిఎడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఎఫ్ డి ఓ కార్యాలయంలో పరిపాలనాధికారి కె.ఎస్.ఎన్.మూర్తి కి మెమోరాండం సమర్పించారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, నాయకులు కొక్కు సారంగపాణి, ఎండి రాసుద్దిన్, కోరం సీతారాములు, బచ్చలి సారయ్య, అరెం నరేష్, బట్టు ప్రసాద్, మోకాళ్ళ రమేష్, ఈసం కృష్ణ, డి. మోహన్ రావు, కల్తి మల్లయ్య, మానాల ఉపేందర్, మల్యాల మల్లేశం, జనగం వాసు, రావూరి ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# విష సంస్కృతికి వ్యతిరేకంగా యువత పోరాడాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా యువత పోరాడాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్)రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ల రమేష్ పిలుపునిచ్చారు. ఇల్లందు మండలం ధర్మపురంలో పివైఎల్ నిర్వహించిన వాలీబాల్ ఆటల పోటీలు బుధవారం సాయంత్రం విజయవంతంగా ముగిశాయి. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనేక వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు దాటిన ఏ ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. అశ్లీల సాహిత్యం, సినిమాలు, మద్యపానం, మత్తు పదార్థాలను పాలకులు యువతపై ప్రయోగించి పక్కదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సామాజిక స్పృహతో సమ సమాజ స్థాపన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రదానోత్సవం చేశారు. వాలీబాల్ ప్రథమ బహుమతి వజ్జ వారిగుంపు, ద్వితీయ బహుమతి ఎర్రాయి గూడెం, తృతీయ బహుమతి మేడికుంట, చతుర్థ బహుమతి ధర్మాపురం గెలుపొందాయి. ఈకార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు గొగ్గల రామచంద్రయ్య, రావూరి ఉపేందర్ రావు, గ్రామ పెద్దలు చింత ఎర్రయ్య, కిన్నెర బుచ్చయ్య, గొగ్గల లాలయ్య, బాలగాని శ్రీను, పివైఎల్ నాయకులు డి.సంపత్, కే.బాలకృష్ణ, కే.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## శివాలయంలో మహా అన్నసమారాధన

**- ఘనంగా శాంతికల్యాణ మహోత్సవం**

దమ్మపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండల కేంద్రం దమ్మపేటలో గల అన్నపూర్ణా సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలలో భాగంగా భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం అర్థరాత్రి స్వామివారి శాంతి కల్యాణ మహోత్సవం భక్తజన సందోహం మధ్య వైభవోపేతంగా జరిగింది. అదే విధంగా ఆలయంలో గురువారం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో అనేక మంది



భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ సదస్సుకు దమ్మపేట నాయకులు

దమ్మపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

కేంద్రం అవలంభిస్తున్న మతోన్మాద, ఫాసిస్టు కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఐఎంఎల్ మాస్‌లైన్ కేంద్ర కమిటి ఆధ్వర్యంలో ఢిల్లీలో ఫిబ్రవరి 28న తలపెట్టిన సదస్సుకు మండలం నుండి పలువురు మాస్‌లైన్ నాయకులు తరలివెళ్ళారు. ఈ మేరకు ఖమ్మం రైల్వేస్టేషన్‌లో మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు ముద్దా భిక్షం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాములు మాట్లాడుతూ దేశంలో సంఘటిత, అసంఘటిత, కార్మికుల కోసం కాదని, కూలీలు, పేద రైతులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ, మధ్యాహ్నభోజన కార్మికులు కాదని సంపన్నులకు, కార్పొరేట్‌లకు అండగా లౌకిక వాదంపై దాడిని, మతపరమైన విభజనను కేంద్రం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ బిజెపిని ఓడించి నూతన ప్రజాస్వామ్య భారతదేశం కోసం సోషలిస్టు భారత దేశం కోసం ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నూపా భాస్కర్, బానోత్ ధర్మ, గోపాలరావు, తోడెం దుర్గమ్మ, నూపా సరోజిని, అమర్లపూడి కోటేశ్వరమ్మ, వాడె గిరి, కాక రమేష్, వాడె శ్రీను, రవిబాబు, చంటి, బుల్లెమ్మ తదితరులు ఢిల్లీ సదస్సుకు మండల నుండి వెళ్ళిన వారిలో ఉన్నారు.



## ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియ

అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండల కేంద్రం అశ్వారావుపేటలో గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి గాను జరిగిన పోలింగ్ నెంబర్ 80కు గాను మొత్తం ఉపాధ్యాయ ఓటర్లు 47 మంది కాగా వారిలో 44 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 20 మంది పురుషులు, 24 మంది మహిళలు ఉండగా పోలింగ్ శాతం 91.48గా నమోదు కాబడింది. ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రం పటిష్ట చర్యలు చేపట్టారు. పోలీస్‌లు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎస్ఐ యయాతి రాజుల పర్యవేక్షణలో ఓటింగ్ సరళి ప్రశాంతంగా ముగిసింది.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

**- సమీక్షించిన జీఎం పర్సనల్ కవితా నాయుడు**



కొత్తగూడెం, ఫిబ్రవరి 27 – ప్రభాతవార్త:

సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో సింగరేణి ప్రధాన కార్యాలయములో కార్పొరేట్ పరిధి లోని వివిధ డిపార్ట్మెంట్ల నందు పని చేసే మహిళా ఉద్యోగులకు, కేసిఓఎ క్లబ్ నందు సేవా సభ్యులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించుటకు చేయవలసిన ఏర్పాట్ల గురించి గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఛాంబర్ మహిళా ఉద్యోగులతో, సింగరేణి సేవా సెక్రటరీలతో మరియు సంబంధిత అధికారులతో జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ పిఎం కవితా నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భముగా జిఎం మాట్లాడుతూ... మార్చ్ 8 వ తేదీన సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్నిఅత్యంత ఘనంగా నిర్వహించుటకు సింగరేణి సంస్థ ఏర్పాట్లను ప్రణాళికలను సిద్దం చేస్తుందని, ఇందులో భాగంగా కార్పొరేట్ ఏరియా మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంధర్భముగా హెడ్డాఫీస్‌లో వివిధ క్రీడా పోటీలను నిర్వహించి సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులందజేస్తామన్నారు. అదే విధముగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా సమితి సభ్యులకు 10వ తేదీన కేసిఓఎ క్లబ్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంధర్భముగా ఆటల పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేస్తామన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతముగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లను చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమములో డిజిఎం(పర్సనల్) .జి.రాజేంద్ర ప్రసాద్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కె .ఉదయ్ కుమార్, మరియు మహిళా ఉద్యోగులు, వెల్ఫేర్ పిఎ కే.వరప్రసాద్ , స్పోర్ట్స్ సుపర్వైసర్ ఎం సి ఫాస్నేట్, పాల్గొన్నారు.




## దమ్మపేటలో 93శాతం పోలింగ్ నమోదు

దమ్మపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి గాను దమ్మపేట మండలంలో గురువారం జరిగిన పోలింగ్ ప్రక్రియ 93శాతం నమోదు కాబడింది. నల్గొండ, వరంగల్, ఖమ్మం టీచర్ పట్టభద్రుల స్థానానికి గాను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం 75 ఓట్లుకు గాను 70 ఓట్లు పోల్ అవ్వగా 93శాతం నమోదు కాబడినట్లు అధికారులు తెలిపారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ జరిగిందని అధికారులు తెలిపారు.

## అంతర్జాతీయ కథల పోటీల్లో పేట విద్యార్థి ప్రతిభ

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



కెనడా అంతర్జాతీయ కథల పోటీల్లో అశ్వారావుపేటకు చెందిన బాల కథా రచయిత సిద్ధాంతపు సాత్విక్ ప్రతిభ కనబర్చాడు. తెలుగు తల్లి కెనడా, గడుగ్గాయి పిల్లల మాసపత్రిక వారు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల పోటీల్లో సాత్విక్‌కు ప్రత్యేక బహుమతి దక్కింది. వివిధ దేశాల్లో నివశిస్తున్న తెలుగు వారి పిల్లల నుండి కెనడాకు చెందిన గడుగ్గాయి ప్రపంచ పిల్లల పత్రిక సంపాదకవర్గం వారు నిర్వహించిన కథన పోటీల్లో సాత్విక్ వ్రాసిన "నిజాయతీ విలువ" అనే కథను పంపించగా ఈ కథ ప్రత్యేక బహుమతికి ఎంపిక కాబడింది. ఇందుకు గాను దృవీకరణ పత్రాన్ని మెయిల్ ద్వారా సాత్విక్‌కు పంపించారు. ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో తన కథకు బహుమతి రావడం పట్ల నిర్వాహకులకు, సంపాదక వర్గ సభ్యులకు సాత్విక్ ధన్యవాదాలు తెలపగా తన కుమారుడికి అంతర్జాతీయ బహుమతి లభించడం పట్ల ప్రముఖ సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఆదివాసీలకు నిత్యావసర సరుకులు పంపిణీ

అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని రమణక్కపేట ఆదివాసీ గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ట్రస్ట్ ఫౌండర్ కొనకళ్ళ సుధారాణి అటవీప్రాంతంలో కాలినడకన గ్రామానికి చేరుకొని 20 ఆదివాసీ కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అదే విధంగా వారి పిల్లలు పోషకాహారం ఐరన్ లోపంతో బాధపడకుండా పండ్లు, పల్లి ఉండలు, సున్ని ఉండలు అందించారు. ఈ క్రమంలో వారికి పలు ఆరోగ్య సలహాలు అందజేశారు.

## ఫలించిన ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనక్ ప్రసాద్ కృషి

**- ఇక నుంచి ఆఫీసుల చుట్టూ తిరగడం రద్దు ..**

**హాస్పిటల్ నుంచే డైరెక్ట్ రిఫెరల్**

రుద్రంపూర్, ఫిబ్రవరి 27 – ప్రభాతవార్త:

అత్యవసరంగా హాస్పిటల్ చేరిన ఉద్యోగి లేక అతని బందువుల ఆరోగ్య పరిస్తితి ఆందోళనకరంగా మారిన పరిస్థితుల్లో మెరుగైన వైద్యం కొరకు కార్పొరేట్ హాస్పిటల్‌కు రెఫరల్ చేసే సందర్భంలో ఉద్యోగి పనిచేసే చోట నుండి రెఫరల్ ఫోటోలతో కూడిన అప్లికేషన్‌పై మేనేజర్, వెల్ఫేర్ ఆఫీసర్ సంతకాలు తీసుకురావాలి. ఎంతో విలువైన సమయం మించిపోయి హాస్పిటల్లో పేషెంట్ యొక్క పరిస్థితి విషమంగా మారి ప్రాణాలను సైతం కొల్పోతున్నందున ఈ పరిస్థితి మారాలని ఈ ఆదునిక కాలంలో కూడా ఇంకా పేపర్ల పై సంతకాలు పెట్టే పరిస్థితి మారాలంటే ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ సింగరేణి సీఎండీకి, డైరెక్టర్లకు వివరించి విన్నవించిన కారణంగా ఎట్టకేలకు పేపర్లోతో సంబంధం లేకుండా హాస్పిటల్ నుండే నేరుగా రెఫరల్ చేయుటకు యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు యాజమాన్యంతో రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతూ...



సంప్రదింపులు చేస్తూ కార్మికుల శ్రేయస్సుకై ఐఎన్‌టీయూసీ పాటుపడుతుందని మరోసారి రుజువైంది. ఈ సదుపాయం కల్పించడంలో కీలక పాత్ర వహించిన ।విగిగేది సెక్రెటరీ జనరల్ రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ సింగరేణి సమస్త ఉద్యోగుల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## స్పీడ్ బ్రేకర్స్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఆర్అండ్‌బి ఆధ్వర్యంలో దమ్మపేట మండలంలో ప్రధాన రహదారులపై పలుచోట్ల జరుగుతున్న స్పీడ్ హంప్స్, స్పీడ్ బ్రేకర్స్ పనులను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పరిశీలించారు. గురువారం పనులను పరిశీలించిన ఆయన ఆశాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రధాన రహదారులపై మాత్రమే కాకుండా అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా సాధారణ రహదారులపై కూడా స్పీడ్ హంప్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రధానంగా పాఠశాలలు, దేవాలయాలు, ప్రమాదకర మలుపుల వద్ద ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. అదే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

# దాతల సహకారంతో గ్రిల్స్, విద్యుత్తు ఏర్పాటు

*కారేపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త*

దేవాదాయ శాఖ గుడి నిర్మాణం పూర్తి చేశారు కానీ మోలిక వసతుల కల్పించడంలో ఆర్థిక వనరులు సమకూర్చలేకపోయారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురుచూసి నిరీక్షించే బదులు మా వంతు సహకారంతో మా ప్రాంతంలో ఉన్న ఆలయాన్ని పరిరక్షించుకునే క్రమంలో ఆలయ అభివృద్ధి పనులకు దాతలు ముందుకు వచ్చి సుమారు మూడు లక్షల 11 వేల రూపాయల ఆర్థిక సహాయంతో ఆలయ అభివృద్ధికి శివాలయానికి మోలిక వసతులు ఏర్పాటు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయిసింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో అతి పురాతనమైన శివాలయం కలదు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో గుడి నిర్మాణం పూర్తి చేశారు. అయితే శివాలయం ముందు వరండాలో నందీశ్వరుడు వేంచేసి ఉన్నారు. ఈ వరండాకు ఎలాంటి రక్షణ లేక



పశువులు, వివిధ జంతువులు శివాలయంలోకి వచ్చి అపవిత్రం చేస్తున్నాయి. పరిస్థితిని గమనించిన గేటుగారేపల్లికి చెందిన భక్తులు బానోతు పరిష్య కాంతమ్మ దంపతుల కుమార్తె అల్లుడు అజ్మీర కృష్ణవేణి శ్యామల్ ల కుమారుడు గంగాధర్, కుమార్తె శృతి లు సుమారు 1,50,000 రూపాయల విలువైన గ్రిల్స్ లను ఆలయానికి బుధవారం శివరాత్రి పండుగ సందర్భంగా అందజేశారు. ఈ శివాలయము గేటు కారేపల్లి నుంచి సుమారు కిలోమీటర్ దూరంలో బుగ్గ వాగు ప్రక్కన ఉన్నది రాత్రి సమయంలో భక్తులు శివాలయంలోకి వెళ్లాలంటే చీకటితో అలుముకున్న ప్రాంతమై భక్తులు ఆలయానికి వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. చాలామంది భక్తులు ఆలయానికి రాలేకపోతున్నారు. గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన భక్తుడు మంద అప్పారావు సుమారు ఒక లక్ష 61 వేల రూపాయలను కరెంటు కొరకు 18 స్తంభాలకు చలానా చెల్లించి స్వామి వారిపై ఉన్న భక్తిని తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పర్సా పట్టాభిరామారావు, ఈవో కే వేణుగోపాలచార్యులు దాతలను ఘనంగా సన్మానించారు. భక్తులు దాతలు ఇరువురిని అభినందించారు.

# అంగరంగ వైభవంగా జరిగిన శివ కళ్యాణం

*కారేపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

మహాశివరాత్రి పర్వదినాన సింగరేణి మండలం గేట్ కారేపల్లి గ్రామం బుగ్గ వాగు సమీపంలో గల రామలింగేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా అత్యంత భక్తి శ్రద్ధలతో బుధవారం అర్ధరాత్రి శివ కళ్యాణం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించటానికి సమీప గ్రామాల్లో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దేవాదాయ శాఖ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా మోలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. పర్సా ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కె. వేణుగోపాలచార్యుల పర్యవేక్షణలో స్వామి వారి కళ్యాణం కన్నుల పండగగా జరిగింది. ప్రారంభంలో గేటు కారేపల్లి గ్రామం నుంచి





ఉత్సవమూర్తుల విగ్రహాలకు మంగళ స్థానాలను నిర్వహించి పల్లకిలో ఊరేగింపుగా శివాలయం వరకు తీసుకొచ్చి కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణపు క్రతువును గేటు కారేపల్లి గ్రామానికి చెందిన హైకోర్టు లాయర్ పరసా అనంత నాగేశ్వరరావు, లక్ష్మీ ప్రసన్న బొల్లు సందీప్, తేజస్వినిపరసహేమంతు, జోష్ణ దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణపు తంతును నిర్వహించారు. ఆలయ పూజారి వలివేటి సురేందర్ శర్మ, వలివేటి సురేష్ శర్మల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళ్యాణ అనంతరం స్వామివారి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరస సనత్ కుమార్ ఆలయ సిబ్బంది పరస సాయి, కృష్ణ, భక్తులు సాయిని నరసింహారావు, నూకల నాగేష్, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్ 95 ఓటింగ్

*కారేపల్లి : ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

నల్గొం డఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం కారేపల్లిలో ప్రశాంతంగా ముగిశాయి మండలంలో 177 ఓట్లకు అధికారులు మూడు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. 177 ఓట్లకు 168 ఓట్లు పోలైనాయి. 95 శాతం ఓటింగ్ జరిగింద. ఓటింగ్ సరళిని మండల స్పెషల్ ఆఫీసర్ కే.నవీన్‌బాబు, తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో సురేంధర్ లు పరిశీలించారు. ఉపాధ్యాయ సంఘాల నేతలు తమ అభ్యర్థి కోసం పోలింగ్ కేంద్ర 100 మీటర్ల దూరంలో శిబిరాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ సమీపంలోని దుకాణాలను మూసివేయించారు. సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్.రాజారాం ఆధ్వర్యంలో బంద్ బస్తును నిర్వహించారు.

## నర్సిరెడ్డి గెలుపుతోనే విద్యా సమస్యల పరిష్కారం

*కారేపల్లి : ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సి రెడ్డి తెలుపుతోనే విద్య రంగ సమస్యలు పరిష్కారం అవుతాయని టీఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర నాయకులు జీవీ.నాగమల్లేశ్వరరావు, జూనియర్ కళాశాల లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పి శెట్టి సురేష్, కేజీబీవీ ఉపాధ్యాయ సంఘం జిల్లాకార్యదర్శి ఎం.కవిత లు మాట్లా డుతూ స్వార్ధ ప్రయోజనాలు,పైరవీలకు తావులేకుండా విద్యరం గంలో పని చేస్తున్న ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం కు నర్సి రెడ్డి పని చేశారన్నారు. ఆయన గెలుపుకు కృషి చేసిన అభిమానులు వివిధ సం ఘాల నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీ.మంగీలాల్, బాలాజీ, భాస్కర్, బానోత్ రాందాస్, కేలోత్ రాములు, ఈరు నాయక్ శ్రీనినాసరావు, రాంకోటి, కొండబోయిన నాగేశ్వరరావు, కే.నరేంద్ర,వై.ప్రకాష్,మూడు శోభన్, బానోత్ బస్సీలాల్, వజ్జా రామారా వు, ముక్కా సీతారాములు, కే.ఉమావతి, యనమగండ్ల రవి, ముండ్ల ఏక్లాంబరం, తలారి దేవప్రకాశ్, కొత్తూరి రామారావు, రేగళ్ల మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కనులారా తిలకించిన భక్తులు

*వైరా,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:*

కళ్యాణం కమనీయం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని వైరా





శ్రీషిరిడి సాయిబాబా మందిరం సాయినగర్ శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రంలో బుధవారం రాత్రి శివపార్వతి పరమేశ్వరుల కళ్యాణం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది. వేదమంత్రాలు భాజాభజంత్రీలు నడుమ ఆదిదంపతుల కళ్యాణోత్సవం షిరిడి సాయి మందిరం కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మందిరంలో ఏర్పాటు చేసిన మండపంలో ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శాస్త్ర ప్రకారం పూజ నిర్వహించారు. కళ్యాణోత్సవంలో స్వామి అమ్మవార్లకు నంబూరు రామారావు శ్రీదేవి దంపతులు ప్రత్యేక పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అర్చకులు బ్రహ్మశ్రీ రంగుబట్ల ప్రసాద్‌శర్మ, తాటికొండాల ఆదిత్యశర్మ శివపార్వతుల కళ్యాణం నిర్వహించి భక్తులకు సకల శుభాలు కలగాలని కళ్యాణం వేడుక విశేషాలను భక్తులకు వివరించారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పార్వతిపరమేశ్వరుల కళ్యాణం తిలకించి పునీతులయ్యారు. అత్యంత వైభవోపేతంగా జరిగిన ఈ కళ్యాణ వేడుకల్లో 15మంది జంటలు పీఠల మీద కూర్చొని కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ వేడుకల్లో మందిర కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు దంపతులు కోశాధికారి లగడపాటి బోసు దంపతులు, మాదినేని దుర్గాప్రసాద్, సునీత దంపతులు, నల్లమోతు వెంకటేశ్వరరావు దంపతులు, మిట్టపల్లి జగన్ మహాలక్ష్మి దంపతులు, రాయల జగదీష్, అన్నపూర్ణ దంపతులు, రాయల వాసు, రోజా దంపతులు, నంబూరి భరత్, భవ్యశ్రీ దంపతులు పాల్గొన్నారు.




# కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## అభ్యర్థి గెలుపు కోసం యూనియన్ నేతల అభ్యర్థన

*కారేపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

తమ యూనియన్ తరపున ఎమ్మెల్సీ పోటీ చేస్తున్న అభ్యర్థికి ఓటు వేయవలసిందిగా కోరుతూ గురువారం యుటిఎఫ్ పి ఆర్ టి యు యూనియన్ నేతలు ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గురువారం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగాఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రం కు సమీపంలో సంఘం నాయకులు ప్రచారం నిర్వహించారు కారేపల్లి మండలంలో ప్రధానంగా యుటీఎఫ్, పీఆర్టీయూ సంఘాలకు చెందిన నాయకులు, బాధ్యులు తమ అభ్యర్థికి ఓట్లు వేయాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమాల్లో యుటిఎఫ్ నాయకులు బానోత్ మంగీలాల్ నాగమల్లేశ్వరరావు బి రాందాస్ కొప్పు శెట్టి సురేష్ టి పి టి ఎఫ్ నాయకులు శ్రీనివాస్ రామకోటి ఏం నాగేశ్వరరావు అప్పారావు వీరు నాయక్ పి ఆర్ టి యు నాయకులు బాలిని వెంకటరెడ్డి, వాంకుడోత్ మంగీలాల్, ఎల్. లక్ష్మణ్, ఎ.సతీష్, ఎ.శంకర్,టి. రమేష్, బి. రాజ్ కుమార్, శ్రీలత, బి. అనూష తదితరులు పాల్గొన్నారు

## మా అభ్యర్థి గెలుపులో భాగస్వామ్యులు కండి

### ఉపాధ్యాయులను ఓట్లు అభ్యర్థిస్తున్న బిజెపి నేతలు

*కారేపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

మా అభ్యర్థి గెలుపులో భాగస్వామ్యులు కావాలని కోరుతూ బిజెపి నేతలు గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ సందర్భంగా ఉపాధ్యాయులను అభ్యర్థించారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గురువారం ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి జిల్లా పరిషత్ పాఠశాలలో పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ వద్ద బిజెపి నేతలు ఓటింగ్కు వచ్చే ఉపాధ్యాయులను ఓటు వేయాలని కోరారు .ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు మేకల మల్లేష్ అధికార ప్రతినిధి రాంప్రసాద్ మాట్లాడుతూఉపాధ్యాయ వృత్తిలో 36 సంవత్సరాలు అనుభవం ఉండి పీజీహెచ్ఎం గా పనిచేసే అందరి అభిమానాలు చూడగొన్న వ్యక్తి సర్వోత్తమ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్లకు భిన్నంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత్ భారత లక్ష్యంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. మహిళలకు 2500 ఆర్థిక సహాయం ఎక్కడికి పోయిందని ఎద్దేవా చేశారు ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ అని గొప్పలు ఉంటుందే కానీ రాష్ట్రంలో ఉన్నత విద్య నుండి ప్రాథమిక విద్య వరకు విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. ఉపాధ్యాయులు బిజెపి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలోబీజేపీ సీనియర్ నాయకులు రైల్వే బోర్డు మెంబెర్ తురక నారాయణ మండల ఇన్చార్జి బి సుజాత, మహిళా మోర్చా అధ్యక్షురాలు సూరపాక జ్యోతి జిల్లా నాయకులు పోదాం రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రారంభం కానున్న వాలీబాల్ టోర్నీ

*కారేపల్లి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

పోలంపల్లి యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల వాలీబాల్ టోర్నమెంట్ శుక్రవారం ప్రారంభమై మూడు రోజుల పాటు కొనసాగుతాయని టోర్నీ నిర్వాహక కమిటీ తెలిపారు.మహాశివరాత్రి,వీరభద్ర స్వామి పండుగ సందర్భంగా మూడు రోజులపాటు ఈ టోర్నీలు నిర్వహించడం జరుగుతుందని పూనం శివారం అన్నారు.మొదటి బహుమతి 20 వేలు రెండవ బహుమతి 16 వేలు మూడవ బహుమతి 12 వేలు నాలుగవ బహుమతి 10 వేలు ఐదవ బహుమతి 8 వేలు ఆరవ బహుమతి 6 వేల రూపాయలు గెలుపొందిన జట్లకు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఏ గ్రామానికి చెందిన క్రీడాకారుడు ఆ యొక్క గ్రామ టీంలో మాత్రమే ఆడాలని ప్రతి క్రీడాకారుడు ఆధార్ కార్డు సమర్పించాల్సి ఉంటుందన్నారు.ఎంట్రీ ఫీజు 500 రూపాయలు చెల్లించాలని,క్రీడలో తుది నిర్ణయం అంపైర్ కు మాత్రమే ఉంటుందని తెలిపారు.

# మంత్రి తుమ్మల జోక్యంతో రోడ్ ఎక్కిన లారీలు

## - సత్తుపల్లి టు కాకినాడకు బొగ్గు రవాణా

## -నెల రోజులు విరామం తర్వాత లారీలకు పని



**సత్తుపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామానికి చెందిన ఓసి భూ నిర్వాసితులు తమ విలువైనటువంటి భూములను ఓసీకి అతి తక్కువ ధరలకు ధారా దత్తం చేసి ఉపాధి కలుగుతుందని లారీలు కొనుక్కొని ఎదురుచూస్తున్న యజమానులకు సింగరేణి వారు బొగ్గు రవాణా కల్పించే విషయంలో తూతూ మంత్రంగా చేస్తున్నారని యజమానులు ఆశలు నిరాశలవుతున్నాయి. ఇటీవల లారీ అసోసియేషన్ వారు ఆధ్వర్యంలో లారీలు ఖాళీగా ఉంటున్నాయి ప్రతినెలా బ్యాంకులకు కిస్తీలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నామని తమ లారీలకు బొగ్గు రవాణా సౌకర్యం కల్పించాలని ఆందోళన చేయటంతో ఎట్టకేలకు సింగరేణి వారు స్పందించి సత్తుపల్లి నుంచి కాకినాడ వరకు ప్రతిరోజు 6000 టన్నులు బొగ్గు 200 లారీలకు రవాణా కల్పించే విధంగా ఒప్పుకోవటం జరిగింది. ఈ రవాణా కొన్ని రోజులు వరకు నడిచి దాదాపు నెల రోజుల నుంచి లారీలకు పని లేకపోయేటప్పటికీ నిలిచిపోయి ఉండటంతో యజమానులు చేసేదిలేక రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వద్దకు టిప్పర్స్ అండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రావి నాగేశ్వరరావు కొండపల్లి రమేష్ రెడ్డిల ఆధ్వర్యంలో యజమానులు కలిసి మంత్రికి వివరించడంతో సింగరేణి సి ఎం డి బలరాం నాయక్ చెప్పటంతో ఈ మేరకు మంత్రి తుమ్మల జోక్యంతో లారీలు గురువారం నుంచి తిరిగి బొగ్గు రవాణా తో రోడ్డు ఎక్కటం జరిగిందని లారీ యజమానులు తెలిపారు. లారీలకు బొగ్గు రవాణా సౌకర్యం కల్పించినందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అధ్యక్ష కార్యదర్శులు రావి నాగేశ్వరావు కొండపల్లి రమేష్ రెడ్డి లారీ యజమానులు కృతజ్ఞతలు తెలిపారు.




# సత్తుపల్లి డివిజన్లో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

## -పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్డిఓ రాజేందర్ గౌడ్

**సత్తుపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సత్తుపల్లి డివిజన్లో గురువారం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఈ పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించగా డివిజన్లో 8 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా ఆరుగురు పి ఓ లను, ఆరుగురు ఏపీవోలు, పదిమంది ఓపివోలు, చొప్పున ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించారు. డివిజన్లో సత్తుపల్లి పెనుబల్లి కల్లూరు ఏంసూరు తల్లాడ ఏన్కూరు మండలాల్లో మొత్తం 611 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా వీరిలో 574 మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 374 మంది మహిళలు 200 మంది చొప్పున తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. డివిజన్లో అత్యధికంగా తల్లాడ మండలంలో నూటికి నూరు శాతం పోలింగ్ నమోదు కాగా అత్యల్పంగా ఏన్కూరు మండలంలో 86.67 పోలింగ్ నమోదయింది. డివిజన్లో మండలాల వారీగా నమోదైన పోలింగ్ వివరాలు ఏనుకూరు మండలంలో 75 మంది ఓటర్ల గాను 43 మంది పురుషులు 22 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు ఇక్కడ 86.67 పోలింగ్ నమోదయింది. కల్లూరు మండలంలో 94 ఓటర్ల గాను 60 మంది పురుషులు 29 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకోగా 94.68 పోలింగ్ నమోదయింది. అలాగే పెనుబల్లి మండలంలో 63 మంది ఓటర్లకు గాను 39 మంది పురుషులు 21 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఇక్కడ 95.24 నమోదయింది. సత్తుపల్లి మండలంలో 277 మంది ఓటర్ల గాను 158 మంది పురుషులు 101 మంది మహిళలు ఓటు హక్కు వినియోగించుకోగా ఇక్కడ 93.50 పోలింగ్ శాతం కాగా ఏంసూరు మండలంలో 65 మంది వాటర్ల గాను 50 మంది పురుషులు 14 మంది స్త్రీలు తమ ఓటు హక్కు వినియోగించుకోగా ఇక్కడ 98.46 నమోదయింది. తల్లాడ మండలంలో 37 మంది వాటర్లో గాను 24 మంది పురుషులు 13 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకొని ఇక్కడ నూటికి నూరు శాతం పోలింగ్ నమోదు అయినట్లు కల్లూరు ఆర్డిఓ ఎల్ రాజేంద్ర గౌడ్ తెలిపారు. పోలింగ్ ప్రారంభం దగ్గర నుంచి డివిజన్లోని పలు మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను కల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ పరిశీలించి అధికారులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. డివిజన్లో 144 సెక్షన్ ఏర్పాటు చేయగా, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా కల్లూరు ఏసిపి అని శెట్టి రఘు పర్యవేక్షణలతో సత్తుపల్లి టౌను, రూరల్, సిఐలు టి కిరణ్, ముత్త లింగం, ల ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పథకాలు ప్రచారంలో సోషల్ మీడియా కీలకపాత్ర పోషించాలి



## - సమావేశంలో ఎమ్మెల్యే దంపతులు

**సత్తుపల్లి ఫిబ్రవరి 27 ప్రభాత వార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తీసుకెళ్లేందుకు ముఖ్యపాత్ర పోషించా లని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు పిలుపునిచ్చారు. సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎన్ ఎస్ యు ఐ,సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలన్నీ ప్రజలకు దశలవారీగా అందిస్తున్నామని వీటన్నిటిని కూడా మీరు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. తాము గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేనటువంటి రుణమాఫీ రైతు భరోసా ఉచిత బస్సు ఉచితవిద్యుత్ సౌకర్యం తదితరులాంటి పథకాలు అమలు చేస్తున్నామని వీటన్నిటిని కూడా మీరు ప్రజల్లోకి ప్రచారం ద్వారా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమారులు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే పనులను ప్రతిపక్షాలు విమర్శలు చేయటాన్ని మీరు ప్రచారాలు ద్వారా తిప్పి కొట్టాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో తాము ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలతో పాటు హామీలు ఇవ్వని పనులు కూడా చేసి పెడుతున్న సంగతే మీరు ప్రచారాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే దంపతులు సూచించారు. రానున్న కాలంలో యువతకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచి భవిష్యత్తు ఉంటుందని మీరందరూ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని ఈ సందర్భంగా ఎన్ఎస్యుఐ యువతకు సోషల్ మీడియా సభ్యులకు ఎమ్మెల్యే దంపతులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరకు శ్రీనివాస్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు కాంగ్రెస్ నాయకులు తోట సుజలా రాణి దూదిపాల రాంబాబు కంటే నాగలక్ష్మి గ్రాండ్ మోలా లి కమల్ పాషా చల్లగుండ్ల నరసింహారావు దొడ్డ శ్రీనివాసరావు ఐదు మండలాలకు చెందిన సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ప్రతినిధులు హాజరైన వారిలో ఉన్నారు.

# కాశ్మీర మహాక్షేత్రంలో పార్వతీ పరమేశ్వరులతో తెప్పోత్సవం

**కల్లూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామపంచాయితీలో కాశ్మీర మహాపుణ్యక్షేత్రం సమీపంలోని శివాలయం ప్రక్కన గల నాగుల చెరువులో పార్వతీ పరమేశ్వర్లు తెప్పోత్సవం నిర్వహించారు. తెలుగు ఉభయ రాష్ట్రాలలో ఒక శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలోనే శివ పార్వతులకు తెప్పోత్సవం నిర్వహించేది. గత సంవత్సరం నుండి కాశ్మీర మహాపుణ్యక్షేత్రం కల్లూరులో పార్వతీ పరమేశ్వర్లు వివాహ మహోత్సవం జరిగిన తదుపి తెప్పోత్సవం నిర్వహించడం జరుగుతుందని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమానంతరం నాగ సర్పం మరియు మల్లె వృక్షం, బిస్మిల్లా ఫైర్ వర్క్స్, తూర్పు గోదావరి జిల్లా పంగిడి వారి సారథ్యంలో సుమారు లక్ష రూపాయల వ్యయంతో టపాసులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు మాడిశెట్టి వెంకటేష్, ఆలయ కమిటి మేనేజర్ ఎస్విడి ప్రసాద్, ధర్మకర్తల మండలి, పోలీస్ ఎస్సై హారిక, సిబ్బంది, ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

**కల్లూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఎన్నికల పోలింగ్ గురువారం ఉదయం గం. 8.00ల నుండి సాయంత్రం గం. 4.00ల వరకు కల్లూరులో ప్రశాంతంగా సాగింది. కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ పోలింగ్‌లో మొత్తం 94 ఓట్లకు గాను 89 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టీయూటిఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాకాల రమేష్, షేక్ చాంద్ సాహెబ్, రాష్ట్ర, జిల్లా మండల కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువతి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

## - జిల్లా మరియు సెషన్స్ కోర్సు జడ్జి తీర్పు

**సత్తుపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**



గత ఐదేళ్ల క్రితం యువతని దారుణంగా హత్య చేసిన ప్రేమున్మాది సంఘటన ఖమ్మం జిల్లాలోని సంచలనం కలిగించిన కేసు విషయం లో నేరం రుజువు కావడంతో నిందితుడికి జీవిత ఖైదీ శిక్ష విధిస్తూ సత్తుపల్లి 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి ఎం శ్రీనివాస్ గురువారం తీర్పు వెల్లడించారు. సత్తుపల్లి రూరల్ సీఐ ము త్తలింగయ్య గురువారం పత్రిక విడుదల చేసిన వివరాలు ప్రకారం 2020 సంవత్సరంలో పెనుబెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన యువతీ హత్య కేసును అప్పటి అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేసి చార్జి సీటు సమర్పించగా వాదోపవాద నలు విన్న న్యాయాధికారి ఎం శ్రీనివాస్ నిందితుడు బొల్లెడు నితిన్ (20) సత్తుపల్లి కు జీవిత ఖైదు రూ 10 వేల రూపాయలు జరిమానా విధించినట్లు సిఐ వెల్లడించారు. నిందితుడు ఆనాడు కాలేజీలో యువతని నమ్మబలికి ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని వచ్చి లంకపల్లి సమీపంలోని గుట్టల్లో హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టినట్టు ఆనాడు మృతుని బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సంఘటన ఆనాడు ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున సంచలనం రేకెత్తించింది. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేవిధంగా పనిచేసిన అప్పటి సీఐలు సురేష్ కుమార్ రవి కుమార్ కరుణాకర్ ప్రస్తుత సీఐ మత్తు లింగయ్య పెనుబల్లి ఎస్ఐ వెంకటేష్ ను ఏపీపీ అబ్దుల్ భాష కోర్టు కానిస్టేబుల్ గిరిని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# పది, ఇంటర్‌లలో నూరు శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యం

## -గురుకులాల జోనల్ ఆఫీసర్ కే.స్వరూపారాణి వెల్లడి



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):* గురుకుల విద్యాలయాలలో పది, ఇంటర్‌లలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు గురుకులాల జోనల్ ఆఫీసర్ కే.స్వరూపారాణి తెలిపారు. త్వరలో జరుగనున్న పది, ఇంటర్ పరీక్షలలో నూరు శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా చేపట్టినట్లు ఆమె చెప్పారు. విద్యార్థులలో వెనకబడిన వారిని గుర్తించి వారి కోస ం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని ఆమె చెప్పారు. గురువారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను ఆమె సందర్శించారు. తరగతి గదులకు ఆమె వెళ్ళి విద్యార్థుల సామర్థ్యంను తెలుసుకున్నారు. వంట గదిలోకి వెళ్ళి వంటలను తనిఖీ చేసారు. విద్యార్థులతో కల్సి ఆమె భోజనం చేసారు. వంటలు ఎలా ఉన్నాయి, రుచికరమైన వంటలు అందిస్తున్నారా లేదా అని ఆమె విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జోనల్ ఆఫీసర్ కే.స్వరూపారాణి మాట్లాడుతూ భద్రాద్రి జోన్‌లో మొత్తం ఐదు జిల్లాలలో కల్సి 19,300 మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు. వారికి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం పౌష్టికాహారంను నాణ్యతలో ఎలాంటి లోపం లేకుండా అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఖమ్మం జిల్లా లోని 12 పాఠశాలలో 925 మంది విద్యార్థులు ఉన్నారని ఆమె చెప్పారు. పదిలో 600 మార్కులకు గాను 550 మార్కులకు పైగా వచ్చే విధంగా విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేసినట్లు ఆమె చెప్పారు. సబ్జెక్ట్‌ల వారీగా ఉపాధ్యాయులు ప్రతి రోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని ఆమె చెప్పారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతినకుండా ప్రత్యేకమైన ఫ్రూట్స్‌ను అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. గురుకులాల ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్షలకు మంచి స్పందన లభించిందన్నారు. జోనల్ పరిధిలో మొత్తం 25,318 మంది పరీక్షలకు దరఖాస్తులు చేసుకున్నారని, వారిలో 97శాతం మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసినట్లు ఆమె తెలిపారు. గురుకులాల ప్రవేశాలను సద్వినియోగం చేసుకోవాలని, విస్తృతంగా ప్రచారం చేసినట్లు ఆమె తెలిపారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు గురుకులాల ఉపాధ్యాయులు స్వయంగా ఫోన్ చేసి పరీక్షలకు హాజరు కావాలని, సమయం, ఇతత్ర వివరాలను వివరించినట్లు ఆమె చెప్పారు. దీని వలన 97శాతం మంది పరీక్షలకు హాజరయ్యారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యం.పద్మావతి, సిబ్బంది పాకనాటి కన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు విద్యుత్ సమస్యను పరిష్కరించిన విద్యుత్ ఏఈ



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):* ఎన్నోఏళ్ళుగా తీవ్ర విద్యుత్ అంతరాయం సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నేలకొండపల్లి ఎస్సీ,బిసి కాలనీకి చెందిన ప్రజలకు ఎట్టకేలకు విద్యుత్ సమస్య పరిష్కారమైంది. విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు గాను నేలకొండపల్లి విద్యుత్ ఏఈ కే.రామారావు ప్రత్యేక చొరవ తీసుకుని గురువారం స్థానిక ఎస్సీ,బిసి కాలనీలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫారంను ప్రజలు అందరికి సమక్షంలో ఆవిష్కరించారు. రెండు కాలనీలకు సంభందించి ఒకే విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఉండటం వలన తరచు విద్యుత్ అంతరాయం కలుగుతుందని గుర్తించిన ఏఈ కే.రామారావు సంభందిత విద్యుత్ ఉన్నతాధికారుల దృష్టికి సమస్య తీసుకు వెళ్ళి పరిష్కారానికి కృషి చేసారు. ఫలితంగా మరొక విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఏర్పాటుకు చొరవ తీసుకుని ఏర్పాటు చేయడం వలన రెండు కాలనీలకు ఒక్కో ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేసినట్లయినది. దీంతో విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా పోయింది. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను పరిష్కరించిన విద్యుత్ ఏఈ కే.రామారావు, ఇతర సిబ్బందికి స్థానిక ఎస్సీ,బిసి కాలనీ వాసులు తమ కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణరెడ్డి, అసిస్టెంట్ లైన్‌మాన్ టి.సురేష్‌బాబు, అన్‌మ్యాన్ బి.రామకృష్ణ, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, గ్రామ ప్రముఖులు, కాలనీ వాసులు కాసాని నాగేశ్వరరావు, గడ్డం లక్ష్మయ్య, రామచంద్రం, పలువురు కాలనీకి చెందిన మహిళలు పాల్గొన్నారు.

# కామేపల్లిలో పూర్ణాహుతితో ముగిసిన కళ్యాణోత్సవాలు

## భక్తులకు మహా అన్నదానం



*కామేపల్లి, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):* కామేపల్లిలోని బాలత్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయంలో గత 3రోజులుగా నిర్వహిస్తున్న శివపార్వతుల కళ్యాణోత్సవాలు గురువారం పూర్ణాహుతితో ముగిశాయి.ఈ సందర్భంగా ప్రతిరోజు శివుని అభిషేకాలు, హోమాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్రహోమాలు, కన్నుల పండుగగాశివపార్వతుల కళ్యాణం జరిగింది.







గురువారం గణపతి పూజ,రుద్రహోమం, మూలమంత్రం, ధ్వజం అవరోహణ, మహా పూర్ణాహుతితో ముగిశాయి.వేద పండితులు బలగం భార్గవ శర్మ బృందం అర్చకులు తుంగతుర్తి సాయి రామకృష్ణ, నర్సింహా శర్మల వేదమంత్రోచ్చారణతో ఆ ప్రాంత మంతా మారుమ్రోగింది.అనంతరం వందలాది మంది భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గొట్టిపర్తి శివాజీ, మహంకాళి రామనర్సయ్య, బండి శ్రీనివాస్, దమ్మాలపాటి శివాజీ, శేషారావు,డాక్టర్ పూజల శివకృష్ణ, వనం సూర్యప్రకాష్, నాగుబండి హ న్మంత రావు, కోటగిరి రాము,భైరోజు శ్రీనివాస చారి, పెరుగు సైదులు, పేరసాని సందీప్, ఆరుద్ర బ్రహ్మం,అజ్మీర హరి, కుమార్, మనోజ్ కుమార్, సాయి, నగేష్,డి. రామనర్సయ్య, సతీష్, స్వరణ్‌కుమార్, నిఖిల్, పాల్గొన్నారు.

# వైభవంగా శివ పార్వతుల ఊరేగింపు

*వీణవంక, ప్రభాత వార్త:* వీణవంక మండల కేంద్రంలోని శివాలయం ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండో రోజైన గురువారం శివ పార్వతుల ఊరేగింపు కు ఆలయ కమిటీ చైర్మన్ రామిడి శ్రీనివాస్ తో పాటు సభ్యులు మంచిర్యాల పట్టణానానికి చెందిన మను కళా బృందం చే చేసిన నృత్యాలు, ప్రదర్శనలను గ్రామంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు వీక్షించి ముగ్ధులయ్యారు.





**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో 93శాతం పోలింగ్

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):* వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో గురువారం సాయంత్రం 4గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి 93శాతం పోలింగ్ నమోదైంది. నేలకొండపల్లి మండలంలో మొత్తం ఉపాధ్యాయుల ఓట్లు 55 కాగా, ఇందులో 51మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో పురుషులు 34మంది, మహిళలు 17మంది ఉన్నారు. మరొక నలుగురు ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు. ఓటు హక్కు వినియోగించుకోని వారిలో ముగ్గురు పురుషులు, ఒక మహిళ ఉన్నారు. ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బంధోబస్తు చర్యలు చేపట్టారు. ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగే విధంగా నేలకొండపల్లి మండల తహశీల్దార్ బి.మాణిక్యరావు, ఎంపిడివో యం.యర్రయ్య, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

## తల్లాడలో వంద శాతం పోలింగ్



*తల్లాడ, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త)* తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వంద శాతం పోలింగ్ నమోదైంది. తహశీల్దార్ వి. సురేష్ కుమార్ ఉదయం నుండే అక్కడే ఉండి పోలింగ్ సరళని పర్యవేక్షించారు. మధ్యాహ్నం కల్లూరు ఆర్డిఒ ఎల్. రాజేంద్రగౌడ్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి బయట వ్యక్తులు ఎవరినీ పోలింగ్ కేంద్రాలకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఎస్సై బానోతు వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## కామేపల్లిలో 95.29శాతం పోలింగ్



*కామేపల్లి, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):* ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కామేపల్లిలో 95.29శాతం నమోదైందని తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్ గురువారం తెలిపారు.స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ప్రశాంతంగా పకడ్బందీగా పోలింగ్ ప్రక్రియ కొనసాగింది.మొత్తం 85మంది ఉపాధ్యాయ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవల్సి వుండగా 81 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని వారిలో 62మంది పురుషులు, 19మంది స్త్రీలు ఉన్నారని తెలిపారు.కాగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై బి.సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.పోలింగ్ ముగిసిన వెంటనే ప్రత్యేక బస్సులో బాక్సులను కౌంటింగ్ కేంద్రానికి తరలించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి నర్సింహా,జూనియర్ అసిస్టెంట్‌లు మోసం రవికుమార్, బావ్‌సింగ్, మదన్, కన్నమాల శ్రీనివాసరావు, మాలపోలు రమేష్,హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరుమలయ్య, డి.వసంత తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం...రమణీయం...వైభవంగా శివపార్వతుల కళ్యాణం





## వేడుకలను తన్మయంతో తిలకించిన భక్తులు

*వైరా,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:*

వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో కొలువుదీరిన శ్రీపార్వతి సమేత శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో అర్ధరాత్రి శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. మహాశివరాత్రి పురస్కరించుకొని ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మండపంలో కళ్యాణం నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శాస్త్ర ప్రకారం పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవంలో స్వామి అమ్మవార్లకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క నందిని దంపతులు శాసనసభ్యులు రాందాస్‌నాయక్, లలిత దంపతులు ప్రత్యేక పట్టు వస్త్రాలు సమర్పించి పీటల మీద కూర్చొని శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. లోక కళ్యాణం కాంక్షిస్తూ విశ్వశాంతి ప్రజాశ్రేయస్సుకు సంబంధించిన సకల శుభాలు కలగాలని అర్చక స్వాములు సంకల్ప పటం పఠించారు. కళ్యాణ్ ఉత్సవాన్ని సాంప్రదాయబద్ధంగా వైభవంగా నిర్వహించారు. ఆలయంలో శ్రీవాసవి నటరాజ మహిళ భజన బృందం నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకల్లో రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, వైరా పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, దొడ్డా పుల్లయ్య, బాలాజీనాయక్, నూతి వెంకటేశ్వరరావు, పొట్లపల్లి నాగేశన్వరరావు, మల్లు రామకృష్ణ, అడుసుమల్లి గణేష్, పమ్మి అశోక్, యడ్లపల్లి వీరయ్యచౌదరి, వనజ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తల్లాడ ఎంపిడిఓ పదవీ విరమణ

*తల్లాడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*



పంచాయితీ రాజ్ శాఖలో 37 సంవత్సరాల క్రితం విధుల్లో చేరి నేడు ఎంపిడిఓగా ఎం. చంద్రమౌళి పదవీ విరమణ చేయనున్నారు. 1989లో పంచాయితీ రాజ్ శాఖలో చేరి ఎన్నికల ముందు గత ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన మణుగూరు నుండి తల్లాడ ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించారు. అయితే గ్రామపంచాయితీ సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తికాగా తల్లాడ పంచాయితీతో పాటు మరో రెండు పంచాయతీలకు స్పెషలాఫీసర్‌గా విధులు నిర్వర్తించారు. ఆరంభంలో కఠినంగా వ్యవహరించినా క్రమేణా తల్లాడ మండల నాయకులతో పాటు సిబ్బందితో సమన్వయంగా పనిచేశారు. కొన్ని సందర్భాల్లో వివాదంగా ఉన్నా క్రమేణా ఆ మచ్చను తొలగించుకుని మండల స్థాయిలో గుర్తింపు పొందారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.

## 37 ఓట్లకు 3 శిబిరాలు

*తల్లాడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గురువారం తల్లాడలో మూడు వర్గాలు మూడు చోట్ల షామీయానాలు ఏర్పాటు చేసి స్థానిక సంస్థల ఎన్నికలను తలపించారు. మండలంలో 37 ఓట్లు ఉండగా యూటిఎఫ్, టీఎస్ యూటిఎఫ్, పిఆర్‌టియూ, బిజేపి నాయకులు వేర్వేరుగా టెంట్లు వేసుకుని ఓటర్లను ఆకర్షించే విధంగా ప్రయత్నాలు చేయడం చూస్తే స్థానిక సంస్థల ఎన్నికలను మరిపించారనడంలో సందేహం లేదు.

## అన్నారుగూడెంలో ఘనంగా సాయినాథుని పల్లకీ ఊరేగింపు



*తల్లాడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా 17వ వార్షికోత్సవం సందర్భంగా రెండవ రోజు గురువారం పల్లకీ సేవ, సాయి నాథుని ఊరేగింపు కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం అఖండ సాయి నామంతో ప్రారంభమైన కార్యక్రమం అనంతరం సాయి



నాథుని ఊరేగింపుతో పాటు విగ్రహాలను ఊరేగింపు చేయగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఊరేగింపు కార్యక్రమంలో మారెళ్ళ లక్ష్మణరావు, తుమ్మలపల్లి సత్యనారాయణ, తుమ్మలపల్లి రమేష్, మల్లీడు వెంకటయ్య పల్లకీ సేవలో పాల్గొనగా, ఈ కార్యక్రమంలో మారెళ్ళ నాగేశ్వరరావు, పూనాటి సత్యం, మారెళ్ళ మల్లిఖార్జున్, గోగుల రాఘవ, పాపినేని మధుసూదనరావు, ఆపతి రామారావు, గుమ్మా వలరాజుతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అట్టహాసంగా కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవములు ప్రారంభం

**పతాకావిష్కరణతో వేడుకలను ప్రారంభించిన బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్. హాజరైన కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మ్యాత్యూ వరప్రసాద్ రాజు, మత గురువులు**

*ఖమ్మం, కల్చరల్ , ప్రభాత వార్త:*

కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవములు గురువారం కరుణగిరి ప్రాంగణంలో అట్టహాసంగా ప్రారంభమైనాయి.



కరుణగిరి చర్చి వద్ద ఖమ్మం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ పతాకావిష్కరణ చేసి వేడుకలను ప్రారంభించారు. కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మ్యాత్యూ వరప్రసాద్ రాజు పర్యవేక్షణలో



జరిగిన ఈ ప్రారంభ కార్యక్రమంలో బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో కరుణగిరి మహోత్సవాలకు విశిష్ట స్థానం ఉందన్నారు. ఈ వేడుకలకు రెండు రాష్ట్రాల నుంచి విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరు కావడం కరుణగిరి క్షేత్ర మహిమను తెలియజేస్తుందన్నారు. లోక రక్షకుడైన ఏసుప్రభు ప్రతి ఒక్కరికి జీవన మార్గాన్ని ప్రబోధించారని క్రీస్తు ప్రభువు మార్గం అందరినీ ఉన్నత స్థితిలో నిలబెడుతుందని తెలిపారు. ప్రేమ, దయ, కరుణ, శాంతి సమాధానంతో లోకంలో సుభిక్షంగా వెల్లి విరియాలని ప్రభువు మార్గం దిశా నిర్దేశం చేస్తుందని తెలిపారు. కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మ్యాత్యూ వరప్రసాద్ రాజు మాట్లాడుతూ గురువారం నుంచి ప్రారంభం అవుతున్న కరుణగిరి ఉత్సవాలు మార్చి రెండవ తేదీ వరకు నాలుగు రోజులపాటు ఆధ్యాత్మిక వైభవంగా జరుగుతాయన్నారు. పతాక ఆవిష్కరణ అనంతరం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో దివ్య బలి పూజ , కరుణగిరి డైరెక్టర్



ఫాదర్ మ్యాత్యూ వరప్రసాద్ రాజు,గాయనీ గాయకుల గేయాలాపనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి మత గురువులు,మఠకన్యలు, విశ్వాసులు, వివిధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## ఏసిపి ఆధ్వర్యంలో మధిరలో స్పెషల్ డ్రైవ్..డ్రంక్ అండ్ డ్రైవ్

*..మధిర ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

వాహనాల ప్రమాదాలను నివారించేందుకు గాను సబ్ డివిజన్ పరిధిలో ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నామని వైరా ఏసిపి రెహమాన్ తెలిపారు. గురువారం మధిర పట్టణంలోని నందిగామ బైపాస్ వద్ద మదిర సీఐ డీ మధు, పట్టణాదనపు ఎస్ఐ చంద్రశేఖర్ రావు, రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి తో కలిసి ఆయన వాహనాల తనిఖీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓవర్ లోడ్ తో ప్రయాణిస్తున్న వాహనాలతో పాటు, త్రిబుల్ రైడ్, మైనర్లు నడుపుతున్న వాహనాలను, లారీలను ప్రయాణికుల వాహనాలను, తనిఖీ నిర్వహించారు. సదరు వాహనాల ధ్రువీకరణ పత్రాలతో పాటు వాహన డ్రైవర్ల లైసెన్సులను పరిశీలించారు. మైనర్లకు సంబంధించి



వాహనాలను గుర్తించి ప్రత్యేకంగా నమోదు చేసుకున్న ఆయన వాహనాల చట్టం మేరకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఏసిపి రహమాన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాల ధ్రువీకరణ పత్రలను లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. అలాగే మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని ఇటువంటి పరిస్థితులు తనిఖీల సందర్భంగా గుర్తిస్తే సదరు వాహనాలను అదుపులోకి తీసుకోవడంతో పాటు మైనర్ల తల్లిదండ్రులను వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏసీపీ తెలిపారు. అలాగే మద్యం సేవించి వాహనాలను నడిపితే కఠినంగా వ్యవహరించిన ఉన్నామని ఆయన తెలిపారు. ప్యాసింజర్ వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని ఓవర్ లోడ్ తో ప్రయాణికులను ఎక్కించుకొని నడపరాదని ఆయన హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో మధిర పట్టణ రూరల్ పోలీస్ స్టేషన్లో పరిధిలోని సిబ్బంది పాల్గొన్నారు.